

నూతన కలెక్టర్ ప్రశాంతి



బదిలీ కలెక్టర్ మాధవీలత



పైడిమెట్ట ఎత్తిపోతల పథకం



అసెంబ్లీలో సీఎం చంద్రబాబుకు సమస్యను విన్నవిస్తున్న ముప్పిడి

సాగునీటికి..నిధులివ్వండి సార్!

- శిథిలావస్థకు చేరిన ఐదు ఎత్తిపోతల పథకాలు
- సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ముప్పిడి
- రూ.21.32 కోట్లు నిధులు ఇవ్వాలని విన్నపం

కొవ్వూరు, జూన్ 22 : కొవ్వూరు నియోజకవర్గంలో మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కోరినట్టు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో శనివారం చంద్రబాబును కలిసి నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాల పరిస్థితిని వివరించినట్టు చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా ఎత్తిపోతల పథకాల పట్ల నిర్లక్ష్యం వహించడంతో మోటార్లు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయన్నారు. నియోజకవర్గంలోని కుమారదేవం, పైడిమెట్ట,బ్రాహ్మణగూడెం, చాగల్లు, వేగేశ్వరపురం ఐదు ఎత్తిపోతల పథకాలు పరిధిలో 17940 ఎకరాల ఆయకట్టు సాగులో ఉందన్నారు. ఐదు పంపింగ్ స్కీమ్‌ల మరమ్మతులకు సంబంధించి రూ.21.32 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరానన్నారు. కుమారదేవం పంపింగ్ స్కీమ్‌కు రూ.7.62 కోట్లు, పైడిమెట్ట పంపింగ్ స్కీమ్‌కు రూ. 5.30 కోట్లు, బ్రాహ్మణగూడెం పంపింగ్ స్కీమ్‌కు రూ. 1.75 కోట్లు, చాగల్లు పంపింగ్ స్కీమ్‌కు రూ.1.55 కోట్లు, వేగేశ్వరపురం పంపింగ్ స్కీమ్‌కు రూ.5.10 కోట్లతో ప్రతిపాదనలు చేయించి చంద్రబాబుకు అందజేశారు. నిధులు మంజూరు చేస్తే నియోజకవర్గంలో సుమారు 19940 ఎకరాల సాగు భూమికి నీరందుతుందన్నారు.

సమస్యల్లో పైడిమెట్ట

తాళ్ళపూడి : పైడిమెట్ట ఎత్తిపోతల పథకం సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతోంది. తాళ్ళపూడి మండలంలో అప్పటి టీడీపీ ప్రభుత్వంలోని ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణబాబు హయాంలో పైడిమెట్ట ఎత్తి పోతల పథకం ఏర్పాటు చేశారు. ఆ పథకం నిర్వహణ గత ఐదేళ్లుగా గాలికొదిలేశారు.దీంతో పంప్‌హౌస్‌లోని మోటార్లు శిథిలావస్థకు చేరాయి. మోటార్లు ఎప్పుడు ఇబ్బంది పెడతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు లక్షల్లో బకాయిలు ఉన్నట్టు సమాచారం. ఆయకట్టు పరిధిలో నీటితీరువా బకాయిలు పేరుకుపోయాయి.ఇప్పటి వరకూ పైడిమెట్ట ఎత్తిపోతల పథ కం అధ్యక్షుడిగా ఉన్న వెంకటేశ్వరరావు రాజీనామా చేశారు.

ధరల నియంత్రణపై దృష్టి పెట్టండి

అధికారులకు జేసీ తేజ్‌భరత్ ఆదేశం

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 22 : కూరగాయల ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్‌భరత్ సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. జేసీ తన ఛాంబర్‌లో శనివారం ధరల నియంత్రణ కమిటీతో సమావేశం నిర్వహించారు. రైతుబజార్లు, కూరగాయల మార్కెట్లలో నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఆహారభద్రత అధికారులు, లీగల్‌మెట్రాలజీ అధికారులు ముమ్మరంగా తనిఖీలు జరపాలన్నారు. కూరగాయల సరఫరాదారులను గుర్తించి రైతులకు లాభసాటిగా, వినియోగదారులకు సరసమైన ధరలకు కూరగాయలను అందించే ప్రయత్నం చేపట్టాలన్నారు. హార్టికల్చర్ డిపార్టుమెంట్ డేటా ప్రకారం జిల్లాలోని స్థానిక కూరగాయల లభ్యత, రైతుల నుంచి కూరగాయలను ఎస్టేట్ ఆఫీసర్లు, డ్వాక్రా సంఘాల ద్వారా రైతుబజార్లలో విక్రయించే మార్గాలపై సమాచారం అందజేయాలన్నారు. టమోటా,ఉల్లిపాయలు, ఇతర కూరగాయలు సమీపంలోని హోల్‌సేల్ మార్కెట్లు, ఇతర జిల్లాల నుంచి టమోటా, ఉల్లిపాయలు తదితర కూరగాయల సేకరణ ధరల వివరాలతో నివేదిక అందించాలని స్పష్టం చేశారు. పౌరసరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలో నిర్మించిన జగన్ ప్యాలెస్ ఇది.. నిర్మాణం చూస్తే రుషికొండను తలపించేలా ఉంది మరి.. ఈ ఇంద్రభవనం ఎందుకో తెలుసా.. ఇది జిల్లా వైసీపీ కార్యాలయంగా చెబుతున్నారు..

రుషికొండను.. తలపించేలా!?

పేదల బిడ్డ జగన్‌కు జిల్లాకో ప్యాలెస్

- ఆర్అండ్‌బీ స్థలంలో అక్రమ నిర్మాణం
- రాజమండ్రిలో మరో ఇంద్రభవనం
- ఏడాదికి కేవలం రూ.వెయ్యి లీజు
- గత ఫిబ్రవరిలో జీవో విడుదల
- ఏడాదిలోనే పూర్తయిన భవనం
- అనుమతులకు దరఖాస్తు లేదు
- ఇష్టారాజ్యంగా సాగిన నిర్మాణం
- కన్నెత్తి చూడని అధికారులు
- కూటమి విజయంతో ఆగిన పనులు

రాజమహేంద్రవరం, జూన్ 22 (ఆంధ్రజ్యోతి) : రుషికొండను తలపించే మరో ఇంద్రభవనం.. ఎక్కడైనా వైసీపీ భవనం అంటే అలా ఉండాల్సిందే మరి.. పెద్ద భవనం చూసిన వెంటనే ఇదీ వైసీపీ కార్యాలయంలా ఉంది అనేంతగా.. రాజమహేంద్రవరంలో వైసీపీ జిల్లా కార్యాలయాన్ని చూస్తే అలాగే అనిపిస్తుంది.. ఇప్పటి వరకూ చరిత్రలో ఏ అధికార పార్టీ చేయని విధంగా వైసీపీ తన కార్యాలయాలు నిర్మించింది.. పోనీ వీటికి అనుమతులు ఉన్నాయా అంటే అదీ లేదు.. ఎవడ్రా మనల్ని అపేది అంటూ కనీసం అనుమతులకు దరఖాస్తు చేయకుండా కోట్లాది రూపాయలతో భారీ భవనం నిర్మించేశారు. అధికారులు మాత్రం చేసేది లేక చూస్తూ ఊరుకున్నారు.

వైసీపీ అక్రమ బాగోతం..

వైసీపీ అక్రమ బాగోతం మరొకటి బయట పడింది. ఐదేళ్లలో పేదలకు సెంటు స్థలంలో ఇంటిని నిర్మించి ఇవ్వలేని వైసీపీ ఏకంగా ఏడాదిలో సుమారు వంద కోట్ల విలువైన 2 ఎకరాల ప్రభుత్వ స్థలంలో తన పార్టీ జిల్లా కార్యాలయాన్ని నిర్మించింది. ఎంతలా అంటే ఆ భవనాన్ని చూస్తే నివ్వెరపోవడం ఖాయం. రుషికొండపై జగన్ నిర్మించిన భవనంలా ఉంది. రాజమహేంద్రవరం నగరం నడిబొడ్డున ఈ భవన నిర్మాణం సాగింది. ఈ భవనానికి ఒక పక్కన ఆర్ట్స్ కాలేజీలో హెలీ ప్యాడ్ ఉండడం కూడా గమనార్హం. అక్కడ హెలీ ప్యాడ్ దిగి నడుచుకుంటూ జిల్లా కార్యాలయంలోకి వచ్చేయవచ్చు. ఇలా అన్ని హంగులూ చూసుకుని భవన నిర్మాణం అయితే చేశారు కానీ కనీస అనుమతుల్లేకుండా భవన నిర్మాణం ఎలా ముందుకు సాగిందనేది ప్రశ్నార్థకంగా మారింది. అధికారం తమ చేతుల్లో ఉంది కదా అని కనీస నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా నిర్మించేశారు.

రెండెకరాలు.. లీజు వెయ్యి..

వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి అధికారం శాశ్వతం అనుకున్నట్టున్నారు. రాష్ట్రంలో పలు చోట్ల ప్యాలెస్‌లతో పాటు జిల్లా హెడ్ క్వార్టర్లలో వైసీపీ కార్యాలయాలను ఇంద్రభవనాల్లా నిర్మించేశారు. వైసీపీ జిల్లా కార్యాలయం కోసం వైసీపీ ప్రభుత్వం రాజమహేంద్రవరంలోని ఆర్అండ్‌బీకి చెందిన రెండు ఎకరాల భూమిని కేటాయిస్తూ గతేడాది ఫిబ్రవరిలో జీవో ఇచ్చింది. ఏడాదికి కేవలం రూ.1000లు చెల్లించేలా లీజుకు తీసుకున్నట్టు అందులో పేర్కొంది. ఇది ఆర్అండ్‌బీ కార్యాలయాలు, గెస్ట్‌హౌస్‌ల ఆవరణలో ఉండడం గమనార్హం.ఈఈ కార్యాలయం, డీఈ కార్యాలయం, రెండు గెస్ట్‌హౌస్‌లు, ఆర్అండ్‌బీ క్వార్టర్లు ఉన్నాయి. వైసీపీ కార్యాలయానికి వెళ్లాలంటే ఆర్అండ్‌బీ ఆవరణ ప్రధాన గేటుగుండానే వెళ్లాలి. ముందు సెంట్రల్ జైలుకు సంబంధించిన భూమి కోసం వైసీపీ నేతలు ప్రయత్నించారు. అక్కడ స్థలం తక్కువగా ఉండడంతో ఆర్అండ్‌బీ స్థలంపై కన్నేశారు.. నాడు అధికార పార్టీ తలచుకుంటే అడ్డేముంది అనుకున్నదే తడవుగా ఆర్అండ్‌బీ స్థలం లీజుకు జీవో విడుదల చేశారు.ఇది రాజ మహేంద్రవరం నడిబొడ్డులో ఉంది. రెండెకరాలు సుమారు రూ.100 కోట్లకు పైనే ఉంటుంది. బయట వక్తులకు లీజుకు ఇస్తే నెలకూ సుమారు రూ.లక్షపైనే ఆదాయం వస్తుంది..అటువంటిది వైసీపీ కేవలం ఏడాదికి వెయ్యి లీజుకు 36 సంవత్సరాలకు తీసుకుంది. ఈ స్థలం వైసీపీకి కేటా యించే సమయంలో ఇక్కడి ఆర్అండ్‌బీ అధికారు లకు కనీస సమాచారం లేదు.ఇప్పటికీ వారికి ఏ విధమైన సమాచారం లేనట్టు చెబుతున్నారు.కానీ కార్యాలయ భవనం మాత్రం రుషికొండ భవనాన్ని తలపించేలా ఇంద్ర భవనంలా నిర్మించారు. పను లు దాదాపుగా పూర్తి కావొచ్చాయి. కానీ భవనం నిర్మించిన భవనానికి ఏ విధమైన అనుమతులు లేకపోవడం గమనార్హం.

నిర్మాణానికి దరఖాస్తు లేదు..

రాజమహేంద్రవరంలో పెద్ద భవనాలు నిర్మించాలంటే రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (రుడా) అనుమతులు తప్పని సరి. కానీ ఇంత వరకూ కనీసం దరఖాస్తు కూడా చేయలేదు.తమకు ఎటువంటి దరఖాస్తు రాలేదని రుడా,మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన సిటీ ప్లానింగ్‌కు సంబంధించిన అధికారులు చెబుతున్నారు. వైసీపీ నేతలు కనుసన్నల్లోనే ఇది జరిగింది. ఈ భవన నిర్మాణానికి ఎంత సొమ్ము అవసరమనే అంచనా .. మెటీరియల్ ఎక్కడి నుంచి వచ్చిందో ఎవరికీ తెలియదు. వేరే ప్రాంతం నుంచి వచ్చిన వారే పనుల పర్యవేక్షణ చూశారు. టీడీపీ-జనసేన- బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ కేవలం ఓ సెక్యూరిటీ గార్డు మాత్రమే ఉంటున్నారు. పనులు ఆగిపోయాయి.చాలా అద్భుతంగా నిర్మించారు. పేదలకు గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను ఇవ్వడానికి లబ్ధిదారులను అష్టకష్టాల పాలుజేసిన పేదల బిడ్డ జగన్ తన కోసం మాత్రం కోట్లాది రూపాయలతో జిల్లాకో ప్యాలెస్ నిర్మించుకున్నారు.జగనన్న కాలనీల్లో సెంటు భూమిలో ఇంటిని నిర్మించి ఇవ్వలేని వైసీపీ ప్రభుత్వం తన కార్యాల యం కోసం ఏకంగా ఏడాదిలోనే పెద్దభవనాన్ని నిర్మించడం గమనార్హం.

భవన నిర్మాణంపై చర్యలు తప్పవు..



అనుమతుల్లేకుండా భవనం నిర్మించడం దారుణం.. నాడు అధికార పార్టీ అయిఉండి ఇలా చేస్తే ఎలా.. ఆ నాయకులు అనుమతుల్లేకుండా భవన నిర్మాణం చేసి ప్రజలకు ఏం చెప్పాలనుకుంటున్నారు.. నాడు వైసీపీ దుర్మార్గ పాలనకు ఈ ఘటనా ఒక నిదర్శనమే.. ఈ భవన నిర్మాణంపై చర్యలు తప్పవు. - **గన్ని కృష్ణ, గుడా మాజీ చైర్మన్, రాజమహేంద్రవరం**

తూర్పు కలెక్టర్‌గా ప్రశాంతి

జీఏడీకి రిపోర్టు చేయాలని మాధవీలతకు ఉత్తర్వులు

రాజమహేంద్రవరం, జూన్ 22 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరి జిల్లా నూతన కలెక్టర్‌గా పి.ప్రశాంతి నియమితులయ్యారు.ఈ మేరకు ప్రభుత్వం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత కలెక్టర్ కె.మాధవీలతను బదిలీ చేసి పోస్టింగ్ ఇచ్చే వరకూ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ)కు రిపోర్టు చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది. కొత్తగా ఏర్పడిన తూర్పుగోదావరి జిల్లాకు తొలి కలెక్టర్‌గా మాధవీలత నియమితులయ్యారు. 2022లో కొత్త జిల్లాల విభజన నేపథ్యంలో ఏప్రిల్ మొదటి వారంలో ఆమె జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. రెండేళ్ల మూడు నెలలు ఇక్కడ ఆమె కలెక్టర్‌గా ఉన్నారు. అధికార వైసీపీకి బాగా దగ్గరగా ఉన్నారనే ఆరోపణలున్నాయి. అధికార వైసీపీ ఏం చెబితే అది చేశారనే అపవాదు ఉంది. జిల్లాలో అంతా తానుగా వ్యవహరించారనే ప్రచారం ఉంది. జిల్లాకు రెండో కలెక్టర్‌గా 2014 బ్యాచ్‌కు చెందిన మహిళా ఐఏఎస్ అధికారి పి.ప్రశాంతి రావడం గమనార్హం.భీమవరం కేంద్రం ఏర్పడిన పశ్చిమగో దావరి జిల్లా మొదటి కలెక్టర్‌గా ఆమె పనిచేశారు. తూర్పుగోదావరి జిల్లా రెండో కలెక్టర్‌గా స్థానం దక్కించుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఆమె బాగా పనిచేశారనే వాదన ఉంది. సార్వత్రిక ఎన్నికల ముందు వైసీపీ నేతలు చెప్పినవాటికి తలూపకపోవడంతో ఫిబ్రవరి నెలలో ఆమెను ఎన్నికల ముందు ఆకస్మికంగా బదిలీ చేశారు. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా నియమించారు. టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో ఆమె తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు.

అల్లూరు సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా దినేశ్‌కుమార్



పాడేరు, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతా రామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత బదిలీ అయ్యారు.ఆమె స్థానంలో ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న ఏ.ఎస్.దినేశ్‌కుమార్‌ను నియమించారు. విజయసునీతను జీఏడీలో రిపోర్టు చేయాలని సూచించారు.ఎన్నికల ముందు (ఫిబ్రవరి 14న) జిల్లా కలెక్టర్ల బదిలీల్లో భాగంగా ఇక్కడ కలెక్టర్‌గా పనిచేస్తున్న సుమిత్‌కుమార్‌ను పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు.ఆయన స్థానంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ ఎం.విజయసునీతను నియమించారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆమె సుమారు నాలుగు నెలల పాటు పనిచేశారు.

ధాన్యం బకాయి రూ.202 కోట్లు



రాజమహేంద్రవరంరూరల్,జూన్ 22 : రబీ సీజన్‌లో ఆర్‌బీకేల ద్వారా రైతులు అమ్మిన ధాన్యంకు సంబంధించి సొమ్ములందక రైతులు ఆందోళన చెందుతు న్నారు. ప్రభుత్వం మారడంతో తమ పరిస్థితి ఏమిటని ఆవేదన చెందుతు న్నారు. గత రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 23,082 మంది రైతుల నుంచి రూ. 498.74 కోట్ల విలువైన 2,28,463.04 మెట్రిక్ టన్నుల ధాన్యం ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేశారు. అయితే రూ.296.31 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలకు జమ చేశారు. ఇంకా రూ. 202.43 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. మండలాల వారీగా బకాయిలు ఇలా ఉన్నాయి.అనపర్తి రూ.82 లక్షలు, బిక్కవోలు రూ.95 లక్షలు, చాగల్లు రూ12.37 కోట్లు, దేవరపల్లి రూ10.97 కోట్లు, గోకవరం రూ.29 లక్షలు, గోపాలపురం రూ.7.88 కోట్లు, కడియం రూ.9.43 కోట్లు, కోరుకొండ రూ.1.7 కోట్లు, కొవ్వూరు రూ.17.72 కోట్లు, నల్లజర్ల రూ.5.35 కోట్లు, నిడదవోలు 33.69 కోట్లు, పెరవలి రూ. 24.53 కోట్లు, రాజమహేంద్రవరం రూరల్ రూ.50 లక్షలు, రాజానగరం రూ.2.72 కోట్లు, రంగంపేట రూ.35 లక్షలు, సీతానగరం రూ.10.36 కోట్లు, తాళ్ళపూడి రూ.19.69 కోట్లు, ఉండ్రాజవరం రూ.42.89 కోట్లు రైతులకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. అధికారులను ప్రశ్నించగా రబీ సీజనుకు సంబంధించి రూ.202.43 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉందన్నారు.త్వరలో రైతుల ఖాతాకు జమవుతాయన్నారు.

రేపటి నుంచి ప్రజాసమస్యల పరిష్కార వేదిక

రాజమహేంద్రవరం సిటీ/రూరల్, జూన్ 22: జిల్లాలో ఈ నెల 24 వ తేదీ నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్ నుంచి ప్రకటన విడుదల చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మార్చి నెల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం నిలుపుదల చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రజల నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా చేపట్టనున్నట్టు తెలిపారు. గతంలో నిర్వహించిన స్పందన స్థానంలో పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. పౌరులు 1902 హెల్ప్ లైన్‌కు కాల్ చేయవచ్చునన్నారు.

బీసీ స్టడీ సర్కిల్‌లో డీఎస్సీ ఉచిత శిక్షణ

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 22 : మెగా డీఎస్సీ -2024 పరీక్షకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు రాజమహేంద్రవరంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పిల్లి సత్యరమేష్ శనివారం తెలిపారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఉచిత శిక్షణకు ఈనెల 30 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 10వ తరగతి, ఇంటర్, ఎస్‌జీటీ టెట్ క్వాలిఫైడ్, రెండు పాస్‌పోర్టు ఫొటోలు, సెల్ఫ్ అడ్రస్ కవర్, సర్టిఫికెట్ జిరాక్సులతో డైరెక్టర్, ఏపీ బీసీ స్టడీ సర్కిల్, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సమీపంలో,రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా అనే చిరునామాకు దరఖాస్తులు చేయాలన్నారు.08832421129 నెంబరులో సంప్రదించాలన్నారు.



గోదారిలో మంచినీటి పైప్‌లైన్ పరిశీలించి.. నీటి నాణ్యత చూస్తున్న కమిషనర్


పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయండి

మునిసిపల్ అధికారులకు కమిషనర్ ఆదేశం

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 22 : రాజమహేంద్రవరంలోని నీటి సరఫరా కేంద్రాలన్నింటిని నిబంధనల మేరకు శుభ్రం చేయాలని కమిషనర్ దినేష్ కుమార్ ఆదేశించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నమోదవుతున్న డయేరియా కేసుల నేపథ్యంలో కమిషనర్ అప్రమత్తమయ్యారు. నగరపాలక సంస్థ ప్రధాన మంచినీటి విభాగాన్ని తనిఖీ చేశారు. ఇంటెక్ పాయింట్,క్లారిఫైయర్స్, ఫిల్టర్ హౌస్,పైప్‌లైన్లను పరిశీలించారు. నగరంలో ఎట్టి పరిస్థితుల్లో నీటి కాలుష్యం లేకుండా జాగ్రత్తపడాలన్నారు. నగరంలో కొన్ని నీటి కుళాయి కనెక్షన్లు కాలువల్లో ఉన్నాయని వాటిని వెంటనే బయటకు పెట్టాలని ఆదేశించారు. అనంతరం తాగునీటి నాణ్యతను కమిషనర్ పరిశీలించారు. ఆయన వెంట కార్పొరేషన్ ఎస్ఈ జి.పాండురంగారావు, ఈఈ మదర్‌షా ఆలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చం ద్రశేఖర్, అసిస్టెంటు ఇంజనీరు శ్రీధర్ ,వాటర్ వర్క్సు సిబ్బంది పాల్గొన్నారు.

రైలు దిగేదెలా.. ఎక్కేదెలా!

ట్రాక్ ఓకే.. ప్లాట్ ఫాం చూస్తే షాకే..



టైల్స్ లేని రెండో ప్లాట్‌ఫాం



మరమ్మతులకు గురైన ట్రాక్

- రెండో ప్లాట్‌ఫాంపై పూర్తికాని పనులు
- భద్రత గాలికి వదిలేసి క్లియరెన్స్
- ప్రయాణికుల రైళ్లు నడపడం కష్టమే
- రైల్వే అధికారుల తీరుపై విస్మయం
- రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో ఇదీ తీరు

రాజమహేంద్రవరం, జూన్ 22 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో ట్రాక్‌ల మరమ్మతుల విషయంలో రైల్వే అధికారుల తీరుపై ప్రయాణికులు విస్తుపోతున్నారు. సగం గీకిన గుండు మాదిరిగా ఆపేసిన పనులను ఎప్పటికి పూర్తి చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ట్రాక్ పనులు పూర్తయినా ప్లాట్‌ఫాం పనుల్లో ఆలస్యం వల్ల రైళ్ల రాక పోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది.ప్రయాణికుల భద్రత గాలికొదిలేస్తూ క్లియరెన్స్ ఇవ్వడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. రైల్వే స్టేషన్‌లో మొత్తం ఐదు ప్లాట్‌ఫాంలు(ట్రాక్‌లు) ఉన్నాయి.రెండో ప్లాట్ ఫాంపై పనుల నిమిత్తం రాక పోకలు ఆపేశారు. నాలుగు, ఐదు ప్లాట్‌ఫాంలపై పూర్తి స్థాయిలో సదుపాయాలు లేవు. కేవలం ఒకటి, మూడు మాత్రమే ప్రస్తుతం పూర్తిగా అందుబాటులో ఉన్నాయి. ఎన్ఎస్‌జీ గ్రేడ్-2 రైల్వే స్టేషన్లో ఇదీ ప్రస్తుత దుస్థితి.

నెలరోజులు రెండో ప్లాట్‌ఫాం మూసివేత

గత నెల 6న గూడ్స్ రైలు రెండో ప్లాట్‌ఫాం వద్ద పట్టాలు తప్పిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజున విజయవాడ నుంచి డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ నేతృత్వంలో ఉన్నతస్థాయి అధికారుల బృందం వచ్చి ట్రాక్‌లను క్షుణ్ణంగా పరిశీలించింది. ఒకటి, రెండో ప్లాట్ ఫాంల ట్రాక్‌లను పూర్తిగా మార్చాలని నిర్ణయించింది. ఆ మేరకు అదే నెల 18వ తేదీన రెండో ట్రాక్ మరమ్మతు పనులు ఆరంభించారు. అవి పూర్తి కావడానికి 25 రోజులు పడుతుందనే అంచనాతో ఆ ట్రాక్‌పై రైళ్ల రాక పోకలు నిలిపివేశారు. అనుకున్న సమయానికి పనులు పూర్తి కాకపోవడంతో మరో ఐదు రోజులు ట్రాక్ మూసి వేత పొడిగించారు. మొత్తం నెల రోజుల తర్వాత.. ఈ నెల 16వ తేదీ నుంచి ట్రాక్‌పై రైళ్లు నడుపుకోవచ్చని ఇంజనీరింగ్ అధికారులు ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇచ్చారు.

ఇంకనూ పూర్తికాని పనులు..

ట్రాక్ మరమ్మతు పనుల నిమిత్తం ట్రాక్టర్లు, యంత్రాలు ప్లాట్ ఫాంపైకి రావడంతో ప్లాట్‌ఫాంపై టైల్సు దెబ్బతిన్నాయి. వాటిని మార్చాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ పనులు పూర్తి చేయకుండా ప్రయాణికుల రైళ్లను నడిపేసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారు. ప్లాట్‌ఫాం ముందు భాగంలో టైల్సు తొలగించడం, కొత్త టైల్సు ఇసుక వంటి మెటీరియల్ ప్లాట్‌ఫాంపై ఉండడంతో ప్రయాణికులు రైళ్లు ఎక్కి దిగే సమయంలో ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. లగేజీని తీసు కెళ్లే క్రమంలో కూడా ఇబ్బందులు తప్పవు. హడావుడిలో ఎవరైనా పొరబాటున రైలు కింద పడితే ఊహించని ఉపద్రవం ముంచుకొచ్చినట్టే. ఇవేమీ ఆలోచించకుండా ఇంజనీరింగ్ అధికారులు క్లియరెన్స్ ఇచ్చేశారు. వాస్తవానికి ప్లాట్‌పాంపై టైల్సు అతికించే పని మూడు రోజుల్లో పూర్తవుతుంది. ట్రాక్ పని పూర్తయిన తర్వాత సుమారు వారం వాటర్ క్యూరింగ్ చేశారు. ఆ సమయం లో ప్లాట్ ఫాం పనులను పూర్తి చేయవచ్చు. కానీ ఎందు కనో ఆ దిశగా ఆలోచన చేయలేదు. దీంతో ట్రాక్ పనులు పూర్త యిపోయినా కేవలం గూడ్స్ రైళ్లు నడపడానికి మాత్రమే వీలు కలిగింది.రెండో ప్లాట్‌ఫాం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తేగానీ మొదటి ప్లాట్‌ఫాం పనులు చేపట్టడానికి వీలులేదు. రెండో ప్లాట్‌ఫాం పూర్తిగా అందుబాటులోకి రావడానికి సమయం పడుతుండడంతో మొదటి ట్రాక్ పనులు ఆలస్యమవుతున్నాయి.

ఐదు ప్లాట్‌ఫాంలు ఉన్నా..

రాజమండ్రి రైల్వే స్టేషను గుండా రోజుకు 160కిపైగా రైళ్లు ప్రయాణిస్తుంటాయి. ఇప్పటికే రెండో ట్రాక్‌పై నెలకిపైగా రాకపోకలు నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. 4,5 ప్లాట్‌ఫాంలు ఉన్నా వాటిపై పూర్తి స్థాయి లో సదుపాయాలు కల్పించలేదు. ప్లాట్‌ఫాంపై షెడ్లు, కోచ్‌ల నెంబర్లు తెలిపే సైన్ బోర్డులు వంటివి నేటికీ ఏర్పాటు చేయలేదు. దీంతో వర్షం వస్తున్నప్పుడు ఈ ప్లాట్‌పాంలపై రైళ్లను నిలిపితే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడతారు.రోజుకు 10 వేల మం దికిపైగా రాక పోకలు సాగించే రైల్వే స్టేషన్‌లో మర మ్మతు పనుల్లో సమన్వయ లోపం, జాప్యంపై ఉన్నతాధికారులు దృష్టి సారించడం తక్షణ అవసరంగా కనిపిస్తోంది.


స్వాగతం-సుస్వాగతం
ప్రజాభిమతం మేరకు, ప్రజాభివృద్దే ధ్యేయంగా,
రాజకీయాలకు ఎప్పటికప్పుడు కొత్త అర్థాలు చెబుతూ సమాజ సేవకే
అంకితమైన నాయక ప్రముఖుడైన కీ॥శే॥ నల్లమిల్లి మూలారెడ్డి గారి తనయుడు
శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారికి
శాసనసభ్యునిగా నియోజకవర్గ ఖ్యాతి దశదిశల వ్యాపింపజేయడానికి
అహరహం శ్రమిస్తూ, పదవికి వన్నెతెచ్చి ప్రజల మనిషిగా వెలుగొందడం
అనపర్తి నియోజకవర్గ అదృష్టంగా భావిస్తూ..రెండవ పర్యాయం శాసనసభ్యులుగా
అఖండ మెజార్టీతో గెలుపొంది శాసన సభలో ప్రమాణ స్వీకారం చేసి నియోజకవర్గంలో
అడుగు పెడుతున్న సందర్భంలో వారికివే మా స్వాగత సుమాంజలులు..
తమలంపూడి సుధాకర రెడ్డి
టిడిపి జిల్లా వాణిజ్య
విభాగం అధ్యక్షులు, అనపర్తి
సెల్: 9849181999
9491981999
శివరామరెడ్డి
యూత్
గొల్లలమామిడాడ, పెదపూడి మండలం
సెల్: 8341312345
కీ॥శే॥ శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి గారు
అనపర్తి మాజీ శాసనసభ్యులు
శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారు
శాసనసభ్యులు, అనపర్తి
నల్లమిల్లి వెంకటరెడ్డి (N.V)
టిడిపి నాయకులు, దుప్పలపూడి
చిర్ల గంగిరెడ్డి
టిడిపి గ్రామశాఖ అధ్యక్షులు, దుప్పలపూడి
ఆళ్ళ గోవిందు
జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన
కార్యదర్శి
వడిశలేరు, రంగంపేట మండలం
సెల్: 9849236272
కుంత్సం విశ్వేశ్వరావు(కాశీ)
టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్యదర్శి, దుప్పలపూడి
నల్లమిల్లి వెంకటరెడ్డి
టిడిపి సీనియర్ నాయకులు, దుప్పలపూడి, 9493121666
కర్రి చిన్నారెడ్డి
టిడిపి నాయకులు, కుతుకులూరు, అనపర్తి మండలం
శింగినీడి నాగ తిరుపతిరావు (దత్తుడు)
మాజీ ఆత్మకమిటీచైర్మన్
సానా శ్రీనివాస వరప్రసాద్
జిల్లా టిడిపి కోశాధికారి
కర్రి బులిరెడ్డి
బి.జె.పి. నాయకులు, పీరారామచంద్రపురం, అనపర్తి మండలం
సెల్: 9490876367
సానా రామకృష్ణ
జనసేన నాయకులు, కరకుదురు
పాటంశెట్టి వెంకటేష్
జనసేన గ్రామశాఖ ధ్యక్షులు, కరకుదురు
మల్లిడి శ్రీనివాసరెడ్డి (వైజాగ్ శ్రీను)
మాజీ వైస్. ఎం.పి.పి, అనపర్తి, 9866236555
యర్రా సురేష్
టిడిపి నాయకులు, (కాపుసంఘం)
మార్కండేయపురం, అనపర్తి, 8074376868
కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను)
అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు, అనపర్తి
శిరసపల్లి నాగేశ్వరరావు
జిల్లా తెలుగురైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్
దుప్పలపూడి, 9618765999
ఆరుమిల్లి అమ్మన్నచౌదరి
తెలుగు యువత అధ్యక్షులు, పెదపూడి మండలం
సత్తి వెంకటకృష్ణారెడ్డి (S.V.)
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9177339999
కొవ్వూరి వెంకటరెడ్డి (వెంకన్నబాబు)
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9866733999
ద్వారంపూడి గోపికృష్ణారెడ్డి
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9959657777
కర్రి సుధాకర్ రెడ్డి
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9515311111
మల్లిడి వెంకటరెడ్డి(వెంకటేష్)
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9515339999
కొవ్వూరి కృష్ణారెడ్డి(ఒరిస్సా)
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9866118117
ఎస్.వి.వి.ఎస్.ఎన్.రెడ్డి (S.V.)
లక్ష్మీనరసాపురం,
గొల్లలమామిడాడ
మేడపాటి ఈశ్వరరెడ్డి (ఉల్లిపాయ)
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9177918555
తాడి రామారెడ్డి
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9573985755
ద్వారంపూడి వి.వి.ఎస్.ఎన్.రెడ్డి
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9059921921
నల్లమిల్లి వీరరాఘవరెడ్డి
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 8520863333
ఎన్.ఎమ్.ఆర్.జి.రెడ్డి & బ్రదర్స్(పెదపూడి)
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9866179652
నల్లమిల్లి సుబ్బారెడ్డి
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 7780625440
మేడపాటి చంద్రారెడ్డి(ఉల్లిపాయ)
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 9059666888
కర్రి సత్యనారాయణరెడ్డి (గుంటూరు)
లక్ష్మీనరసాపురం, గొల్లలమామిడాడ
సెల్: 6302455688
జుత్తుక సూర్యకుమారి కృష్ణ
అనపర్తి నియోజకవర్గ తెలుగుమహిళ
అధ్యక్షురాలు. మామిడాడ
జుత్తుక సూరిబాబు
టిడిపి రాష్ట్ర శెట్టిబలిజ సాధికార సభ్యులు
గొల్లలమామిడాడ
హెచ్.వి.వి.ఎస్. శర్మ(హోతా శర్మ)
అనపర్తి
సెల్: 9989928518
పైడిమళ్ళ సోమరాజు
టిడిపి జిల్లా అధికార ప్రతినిధి
పైడిమళ్ళ స్వామి
నియోజకవర్గ ఎస్.సి.సెల్ అధ్యక్షులు, కుతుకులూరు
వెంకటరమణ కిరాణా స్టోర్స్
ఫ్రెండ్ సర్కిల్
గాంధీబొమ్మ సెంటర్, అనపర్తి
నల్లమిల్లి వెంకన్నబాబు
మాజీ ఎం.పి.టి.సి, రాయవరం మండలం ఎం.పి.టి.సిల సమాఖ్య
మాజీ అధ్యక్షులు, కోనసీమ జిల్లా టిడిపి కార్యదర్శి, పసలపూడి
చింతా ప్రకాశ్ రెడ్డి
టిడిపి సీనియర్ నాయకులు, అనపర్తి
సెల్: 9440003355
బెండమూరి రాజశేఖర్(ధోని)
టిడిపి సీనియర్ నాయకులు, అనపర్తి
బెండమూరి మధుసూదన్
అనపర్తి
కె.ఎ.ఆర్.పాల్లీ కాంప్లెక్స్, కాపవరం
మే॥పా॥ కర్రి అప్పారెడ్డి, 866483555
కర్రి శ్రీధర్‌రెడ్డి, 984934155
ది అనపర్తి హోటల్స్ అసోసియేషన్
ప్రెసిడెంట్: చింతా వీర్రాఘవరెడ్డి (సిరి)
అనపర్తి, సెల్: 9866197444
చింతా వీర్రాఘరెడ్డి (సిరి ఫ్యామిలి)
తేతలి రామారెడ్డి (రాము)
అనపర్తి
సెల్: 94891 25000
మల్లిడి వీర్రాఘవరెడ్డి (రఘురెడ్డి)
ఆర్.ఆర్.బ్రిక్స్ ఇండస్ట్రీ, పసలపూడి
సెల్: 8985155555
మల్లిడి ఆదినారాయణరెడ్డి
మల్లిడి కృష్ణారెడ్డి
ఆది యూత్, అనపర్తి
ఓగిరెడ్డి సత్తిరెడ్డి
(జమిందార్)
అనపర్తి
వెలుగుబంటి సత్తిబాబు
టిడిపి మండలపార్టీ అధ్యక్షులు
రంగంపేట, 99498 65444
ఉద్దండరావు శ్రీనివాసరావు
టి.ఎన్.టి.యు.సి.రాష్ట్ర ఉపా అధ్యక్షులు
వీరంపాలెం, 9866511444
పోతుల వెంకట్రాజు
మాజీ డి.సి.ఎం.ఎస్. వైస్ చైర్మన్
రంగంపేట సొసైటీ చైర్మన్, వడిశలేరు
పి. వీరవెంకట సత్యనారాయణ (చిన్నయ్య కాపు)
గ్రామశాఖ అధ్యక్షులు,రంగంపేట
మల్లిపూడి సత్తిబాబు
నియోజకవర్గ తెలుగురైతు ఉపాధ్యక్షులు, మాజీ ఎం.పి.టి.సి., చంద్రేడు
నీలపాల త్రిమూర్తులు M.A.B.L.,
నీలపాల నాగ సత్యవీరవేణి, Ex.MPP.
టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి,
అచ్యుతాపురం, రంగంపేట మండలం,
సెల్: 9866282418
మోదుకూరి సత్తిరాజు
టిడిపి సీనియర్ నాయకులు
మర్రిపూడి
పుట్టా వెంకటేష్
టిడిపి గ్రామశాఖ అధ్యక్షులు,
మర్రిపూడి
కొమ్మన రాంబాబు
మండల తెలుగురైతు అధ్యక్షులు,
మాజీ ఉప సర్పంచ్, సింగంపల్లి
మోదుకూరి గోపాలకృష్ణ
టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎం.పి.టి.సి.,
పెదరాయవరం, 9666611618
అడబాల వెంకట్రావు
మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్
ఎస్.టి.రాజాపురం, 9642434633
కాండా సుందర్ సింగ్
నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు
ఆళ్ళ చినగోవిందు
టిడిపి నాయకులు, ఎస్.టి.రాజాపురం
తెలుగుదేశం పార్టీ
నాయకులు, కార్యకర్తలు
అనపర్తి సావరం, మహలక్ష్మిపేట
రామకృష్ణారెడ్డి గారి అభిమానులు
ఆరుమిల్లి ప్రసాద్
అచ్యుతాపురం, పెదపూడి మండలం
9912404999
మెర్ల ప్రభాకర చౌదరి (చినబాబు), సహపురం
పైని వీరవెంకట సత్యనారాయణ (నల్లబాబు), చింతపల్లి

ఏజెన్సీ సమాచారం

నిబంధనలకు విరుద్ధంగా

డీసీసీబీ చైర్మన్ పదవి ఇచ్చారు

● సొసైటీలలో రూ. కోట్ల సొమ్ములు దుర్వినియోగం

● వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

ఎటపాక, జూన్ 22 : గత వైసీపీ ప్రభుత్వంలో తూర్పుగోదావరి జిల్లా నుంచి అనంతబాబుకు నిబంధనలకు విరుద్ధంగా డీసీసీబీ చైర్మన్ నామినేట్ పదవి ఇచ్చారని, ఆ పదవితో అనంతబాబు సొసైటీలలో రూ.కోట్ల సొమ్ములను దుర్వినియోగం చేశారని వైఎస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీసీసీబీ చైర్మన్‌గా అనంతబాబు సహకార చట్టాలకు విరుద్ధంగా మండల సొసైటీ మండల, సహకార సంఘం అధ్యక్షులను నియమించారని అన్నారు. గ్రామాల్లో రైతులకు పంపిణీ చేసే ఎరువులు, విత్తనాలు, దాంతోపాటు ధాన్యం కొనుగోళ్లలో అనేక అక్రమాలకు అనంతబాబు పాల్పడ్డారని ఆరోపించారు. రుణాలు పొందిన రైతులు వాస్తవంగా భూమిలేని నిరుపేదల రైతులని, బినామీ పేర్లతో అనంతబాబు కోట్ల రూపాయాల ప్రభుత్వ సొమ్ముని దోచుకున్నారని ఆరోపించారు. ధాన్యం నిల్వల పేరుతో నిర్మించిన గోడౌన్‌లు ఇంకా పూర్తి కాలేదని, నాసిరనంగా నిర్మించి, నిర్మాణాలు పూర్తి కాకుండానే బిల్లులు చెల్లించుకన్నారని, దానిపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం నామినేట్ చేసిన జిల్లా, మండల కమిటీలే కొనసాగుతున్నాయని, వాటిని రద్దు చేయాలని అధికారులను కోరారు. త్వరలో అనంతబాబు అవినీతిపై సహకారశాఖ మంత్రి, సీఎం చంద్రబాబుని కలిసి ఫిర్యాదు చేస్తామని మంగేశ్వరరావు చెప్పారు.

భారీ ఎత్తున కోడి పందేలు

● ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

దేవీపట్నం, జూన్ 22: ఈనెల 20వ తేదీన మండలంలోని కొండమొదలు ఆర్అండ్ఆర్ కాలనీ సమీపంలోని తోటలో భారీ ఎత్తున కోడి పందేలు జరిగాయి. ఈవిషయం ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. ఇతర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో కార్లు, వివిధ వాహనాల్లో పందెంరాయుళ్ల చేరుకుని పందేలు ఆడినట్లు తెలిసింది. ఈ పందేల్లో లక్షల రూపాయలు చేతులు మారినట్లు సమాచారం. దీనిపై పోలీసులను అడిగితే ఎటువంటి సమాచారం లేదని వివరించారు. స్థానికులు మాత్రం భారీగా పందేలు జరిగినట్లు చెబుతున్నారు. పందేలు జరిగినా అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరించడంపై టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మట్ట మెహర్‌బాబాగౌడ్ ఎస్పీకి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేస్తానన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

కూనవరం, జూన్ 22: ప్రభుత్వపరంగా విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలు, కిట్లపై జగన్‌బొమ్మ ఉన్నప్పటికీ నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఆ పుస్తకాలు పంపిణీ చేయడం ప్రభుత్వం మంచితనానికి నిదర్శనమని టీడీపీ జనసేన కార్యకర్తలు అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కక్షసాధింపులకు పోయేదని, కానీ ఈ ప్రభుత్వం ప్రతీరంగాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వ నిధులు వృథా కాకుండా గతేడాది ప్రింట్ చేసిన పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హేమంత్, వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, టీడీపీ నాయకులు చెలకాని ఉమామహేశ్వరరావు, గడ్డిపాటి ప్రసాద్, రాము, శివ, జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేం ద్ర, బద్రి, యాలం శ్రీకాంత్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో గొందిగూడెం పాఠశాల

● నూతన భవనాన్ని మంజూరు చేయాలి



పాఠశాలకు నూతనభవనాన్నిమంజూరు చేయాలని కోరుతున్న సీపీఎం నాయకులు, గ్రామస్తులు

మోతుగూడెం, జూన్ 22: కొత్తపల్లి పంచాయతీ గొందిగూడెం గ్రామంలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి స్వచ్ఛంద సంస్థ ఎన్జీవో వారి సహకారంతో రేకులషెడ్డులో నిర్వహిస్తున్న పాఠశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సీసం సురేష్ డిమాండ్ చేశారు. శనివారం గొందిగూడెం గ్రామంను సీపీఎం పార్టీ మండల నాయకులు సందర్శించారు. ఈసందర్భంగా గ్రామస్థులతో గ్రామ ప్రధాన సమస్యలపై పరిష్కారం కోసం చర్చించామని ఈ సందర్భంగా గ్రామపెద్దలు, యువత, సీపీఎం పార్టీ మండల నాయకత్వంలో గ్రా మంలో పాత పాఠశాల భవనం స్లాబ్ పూర్తిగా ధ్వంసమై విద్యార్థులు అభ్యసన కొనసాగించడానికి నిరుపయోగంగా మారడంతో మంజూరు చేయాలని అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా స్పందించడం లేదన్నారు. పాఠశాల శిథిలావస్థను గమనించిన స్వచ్ఛంద సంస్థ, ఎన్జీవో వారి సహకారంతో రేకుల షెడ్డు నిర్మించి పాఠశాలను కొనసాగిస్తున్నటు వంటి పరిస్థితి. ఈ రేకుల షెడ్డు ను సీపీఎం బృందం పరిశీలించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పేరుతో విద్యా వ్యవస్థలో విద్యాలయాల్లో విద్యార్థుల అవసరాలకు నిధులు కేటాయిస్తున్నట్లుగా ఐదేళ్లు కాలయాపన చేసిందని నూతనంగా ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం శిథిలావస్థలో ఉన్న గొందిగూడెం లాంటి పాఠశాలకు నూతన భవనాన్ని మంజూరు చేసి విద్యార్థులకు పాఠశాల అందుబాటులోకి తేవాలన్నారు. మంచినీటి వసతిని మెరుగుపరచాలని, ట్యాంక్ వద్ద ఉన్న మైనర్ సమస్యలను పరిష్కరించి మంచినీటి వృథాను అరికట్టాలన్నారు. గ్రా మాల్లో వీధిలైట్లు ఏర్పాటుచేసి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు పల్లపు వెంకటేష్, పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, దూబీ లక్ష్మయ్య, దూవి రమేష్, రాంబాబు,లేలే రామారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలి

● డొంకరాయి ఎస్ఐ శివకుమార్

మోతుగూడెం, జూన్ 22: ఎస్పీ తుహిన్‌సిన్హా, చింతూరు సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ ఏఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి, చింతూరు సీఐ ఎం. గజేంద్రకుమార్ ఆదేశాల మేరకు డొంకరాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న హైస్కూళ్లలో మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డొంకరాయి జడ్పీ హైస్కూల్, ప్రభుత్వ గిరిజన బాలికల హైస్కూల్, మంగంపాడు ప్రభుత్వ గిరిజన బాలల హైస్కూల్‌లో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడంవల్ల మనుషులు సైకోల్లా మారి వికృత చేష్టలతో మృగంలా మారుతారని తెలిపారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు పండించడం, రవాణా చేయడం, సేవించడం, చట్టరీత్యా నేరం అని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలపై అవగాహన పెంచుకుని తెలియని వారికి చెప్పి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. డొంకరాయి జడ్పీ హైస్కూల్‌లో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీటీసీ కేవీ రమణ మాట్లాడుతూ గంజాయి కేసుల్లో ఇరుక్కు ంటే కుటుంబం చిన్నాభిన్నం అవుతుందన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డొంకరాయి ఎస్ఐ శివకుమార్

రామవరం-రాయవరం రోడ్డుకు

రూ.1.50 కోట్ల నిధులు విడుదల

అనపర్తి జూన్ 22: మండలంలోని రామవరం-రాయవరం రహదారి మరమ్మతులకు రూ.1.50 కోట్ల డీఎంఎఫ్ నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ మాధవీలత విడుదల చేసినట్టు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ రహదారి కనీసం నడవడానికి వీలులేనంత దుర్భరంగా మారిందని, వైసీపీ ప్రభుత్వ పాలనలో ఈ రోడ్డు వైపు నాయకులు కన్నెత్తి చూడలేదన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయించినా పనులు నిలుపుదల చేశారన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

'నన్నయ' ఆచార్యులకు రూసా ప్రాజెక్టులు



వీసీ నుంచి అందుకున్న రూసా ప్రాజెక్టు పత్రాలతో ఆచార్యులు

▸▸ 8 మందికి ప్రాజెక్టు పత్రాలు అందజేసిన వీసీ పద్మరాజు

దివాన్‌చెరువు, జూన్ 22: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఎనిమిది మంది ఆచార్యులకు రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షాఅభియాన్ (రూసా) ద్వారా ప్రాజెక్టులు మంజూరయ్యాయని ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజుతెలిపారు. విశ్వవిద్యాలయంలో సంబంధితులకు ప్రాజెక్టు పత్రాలను శనివారం వీసీ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనివర్శిటీ ఆర్ట్స్, కామర్స్ కళాశాలలోని ఆంగ్ల విభాగానికి చెందిన ఆచార్య కె.శ్రీరమేష్, ఎస్.సజన్‌రాజ్ లకు, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని ఆచార్య వై.శ్రీనివాసరావు, ఆచార్య కేవీ స్వామి, ఆచార్య డి.కళ్యాణి, కె.నూకరత్నం, ఎ.మట్టారెడ్డి, పి.విజయనిర్మ లకు ప్రాజెక్టులు మంజూరయ్యాయన్నారు. రూస నిధులతో నిర్వహించే ఈ ప్రాజెక్టులను సమర్థవంతంగా పూర్తి చేసి కొత్తవిషయాలను సమాజానికి అందించాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యోగా కాన్షియస్ ట్రస్ట్‌తో 'నన్నయ' ఎంవోయూ

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, సెంటర్స్ ఆఫ్ యోగా కాన్షియస్ ట్రస్ట్(వైసీటీ) గోదావరి శాఖ కానవరంలోని శ్రీరాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా మధ్య అవగాహన ఒప్పందాన్ని తిరిగి ప్రారంభించామని ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. విశ్వవిద్యాలయంలో శనివారం ఎంవోయూ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ సుధాకర్, శ్రీ రాపర్తిరామ యోగా సంస్థ కార్యదర్శి ఎంవీజీఎస్ శర్మ ఎంవోయూలపై సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వైసీటీ, నన్నయ వర్శిటీ మధ్య ఎంవోయూ తిరిగి ప్రారంభించామని, విద్య పరిశోధనలను ప్రోత్సహించడానికి సంయుక్తంగా పనిచేస్తామన్నారు. సంస్థ సహకారంతో పీజీ డిప్లమో ఇన్ యోగా కోర్సును అందిస్తున్నామని, అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డీన్ ఆచార్య పి.సురేష్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

బయోవేస్ట్ ప్లాంట్‌ను తొలగించాలి

పల్లకడియంలో గ్రామస్థుల ఆందోళన

రాజానగరం, జూన్ 22: ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారిన బయోవేస్టేజ్ ప్లాంట్‌ను తక్షణమే తొలగించాలని కోరుతూ మండలంలోని పల్లకడియం గ్రామస్థులు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ చావా రమ్య, టీడీపీ నాయకులు అట్రు బ్రహ్మాజీ, కొండ సుబ్బారావు తదితరులు మాట్లాడుతూ జీవ వైద్య, సర్జికల్ వ్యర్థాలను దహనం చేసే సమయంలో ఈ ప్లాంట్ నుంచి వచ్చే వాయు కాలుష్యం వల్ల గ్రామస్థులు రోగాల బారిన పడుతున్నారని, దట్టమైన పొగలు గ్రామాన్ని కమ్మేస్తున్నాయన్నారు. ఈ ప్లాంట్ నుంచి వెలువడే కాలుష్యం వల్ల పశువులు కూడా మృత్యువాత పడుతున్నాయని ఆరోపించారు. సుమారు 20 ఏళ్ల కిందట చిన్నదిగా స్థాపించిన ఈప్లాంట్ ప్రస్తుతం సుమారు రెండున్నర ఎకరాల్లో విస్తరించిందని, పంచాయతీ అనుమతులు కూడా పొందలేదన్నారు. దీనికి చేరువలోనే గత ప్రభుత్వం జగనన్న కాలనీ ఏర్పాటులో భాగంగా 480 మంది లబ్ధిదారులకు నివాస స్థల పట్టాలు కూడా పంపిణీ చేసిందన్నారు. ఈ ప్లాంట్‌ను గ్రామం నుంచి తొలగించాలని గతంలో కాలుష్య నియంత్రణ మండలికి అనేక మార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. గ్రామస్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు ఇప్పటికైనా బయోవేస్టేజ్ ప్లాంట్‌ను తొలగించాలని కోరారు.



పల్లకడియంలో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

రాష్ట్ర డీజీపీ, హోం మంత్రిని కలిసిన నల్లమిల్లి



అనపర్తి, జూన్ 22: నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పలువురు మంత్రులు, అధికారులను శనివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా హోం మంత్రి వంగలపూడి అనితను కలిసి, సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడులను నల్లమిల్లి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంగళగిరిలో రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన ద్వారకా తిరుమలరావును ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి బీజేపీ స్టేట్ మీడియా ఇన్‌చార్జి పాతూరి నాగభూషణంతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలో రిటైర్డ్ డీజీపీ ఎమ్.మాల కొండయ్య, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి పూనం మాల కొండయ్య దంపతులను ఎమ్మెల్యే నల్లమిల్లి కలిసారు. ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గంలో పోలీసులు, వైసీపీ నాయకుల అరాచకాలతో అనేక అక్రమ కేసులు పెట్టారని వీటి నుంచి బయట పడేందుకు తగు సూచనలు సలహాలు అందించాలని కోరినట్టు తెలిపారు. అలాగే దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సత్యనారాయణను నల్లమిల్లి కలిశారు.

పొట్టిలంక సచివాలయాన్ని సందర్శించిన

వైద్యారోగ్యశాఖ తనిఖీ బృందం

కడియం, జూన్ 22: పొట్టిలంక సచివాలయం-1ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తనిఖీ బృందం (డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్) సందర్శించింది. ఈ సందర్భంగా సచివాలయం ద్వారా హెచ్‌ఎంఐఎస్, ఆర్‌సీహెచ్, రక్తహీనత ఉన్న కిశోర బాలికలు, గర్భిణులకు అందిస్తున్న సేవలను, పాఠశాల బయట, లోపల ఉన్న పిల్లలకు అందుతున్న సేవలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పొట్టిలంక-1 ద్వారా అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. కార్యక్రమంలో నేషనల్ హెల్త్‌మిషన్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యారాణి, డీపీహెచ్ ఎన్.వసంతలక్ష్మి, ఎంఎస్ఐ రామకృష్ణ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎస్.జెస్సీప్రియ, ఆరోగ్య విస్తరణాధికారి ఎం.రామకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

తొలగించిన డివైడర్ మూసివేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

దివాన్‌చెరువు, జూన్ 22: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై తొలగించిన డివైడర్‌ను అధికారులు మూసివేశారు. తొలగించిన డివైడర్ మూసివేత ఎప్పుడో? అనే శీర్షికన ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఈ నెల 20న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డివైడర్ తొలగించిన చోటు నుంచి వాహనాలతో ఇక్కడ రోడ్ మళ్లేందుకు వీలు లేకుండా తాత్కాలికంగా ఆ రోజే ట్రాఫిక్ కోన్లను ఏర్పాటు చేశారు. అనంతరం అక్కడ తిరిగి డివైడర్‌ను మూసివేసే పనులను రెండు రోజులుగా చేపట్టి శనివారం పూర్తి చేశారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

కడియం, జూన్ 22: ప్రతి రోజూ ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత కలుగుతాయని సర్పంచ్ అన్నందేవుల చంటి, విజయ దంపతులు అన్నారు. మాధవరాయుడుపాలెంలోని ఈశ్వ రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ధ్యానం, యోగసనాలు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రతి రోజు కొద్ది సమయం ధ్యానం చేయాలన్నారు. యోగసనాలు, ధ్యానం చేసే పద్ధతులు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో వైద్యులు, ఓం శాంతి సభ్యులు పాల్గొన్నారు.



ద్వారకాతిరుమలకు జనసైనికుల పాదయాత్ర

కడియం, జూన్ 22: కడియపుసావరం జనసేన సర్పంచ్ చెక్కపల్లి మురళీకృష్ణ, నాయకులు గందం గోవిందు, చెన్నా శ్రీను ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుమారు 25 మంది జనసైనికులు పాదయాత్రగా శనివారం ద్వారకా తిరుమల వెంకటేశ్వరస్వామి దర్శనానికి బయలుదేరారు. కందుల దుర్గేష్ ఎమ్మెల్యేగా గెలిస్తే ద్వారకా తిరుమల పాదయాత్రగా వస్తామని మొక్కుకున్నామని, ఆయన నిడదవోలు ఎమ్మెల్యేగా విజయం సాధించడమే కాక, మంత్రిగా పదవి పొందడంతో మొక్కు తీర్చుకునేందుకు చినతిరుపతికి పాదయాత్రగా బయలుదేరామన్నారు. వీరికి మండలంలో జనసైనికులు సంఘీభావం తెలిపారు.

పుల్లా కుటుంబానికి బూరుగుపల్లి పరామర్శ

కడియం, జూన్ 22: ఇటీవల మాతృ వియోగం పొందిన పుల్లా రామారావును నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ గిరజాల వెంకటస్వామినాయుడు, ఆకుల వీర్రాజు, గట్టి నర్సయ్య, యాదల స్టాలిన్, గిరజాల బాబు, పంతం కొండలరావు, పాటంశెట్టి రవి, నక్కా రాజబాబు, రాచమల్లు బాలాజీ, ముద్రగడ జమీ పాల్గొన్నారు.

కొత్తూరి కుటుంబానికి పరామర్శ

కడియం, జూన్ 22: ఇటీవల మాతృ వియోగం పొందిన కొత్తూరి బాల నాగేశ్వరరావు, కొత్తూరి కృష్ణ సోదరులను శనివారం పలువురు పరామర్శించారు. పరామర్శించిన వారిలో వెలుగుబంటి నాని, గిరజాల బాబు, అన్నందేవుల చంటి, యాదల స్టాలిన్, ముద్రగడ జమీ, తాడాల చక్రవర్తి, గుత్తుల హరిప్రసాద్, చిక్కాల ఉమామహేశ్వరరావు, నాగిరెడ్డి రామకృష్ణ ఉన్నారు.

యువకుడి అదృశ్యం

రాజమహేంద్రవరం, జూన్ 22(ఆంధ్రజ్యోతి): రామదాసుపేటకు చెందిన 20 ఏళ్ల గంధం గణపతి చిన్నాన్న లక్ష్మణరావు ఇంట్లో ఉంటున్నాడు. తండ్రి వేరే రాష్ట్రానికి ఉపాధి నిమిత్తం వెళ్లాడు. గణపతి 21న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగా రాలేదని చిన్నాన్న ఫిర్యాదుతో త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకులకు గాయాలు.. కొవ్వూరుకు చెందిన అడ్డూరి హర్షవర్ధన్ తన స్నేహితుడు వినయ్‌కుమార్‌తో కలిసి శనివారం రాజమహేంద్రవరం వచ్చాడు. ఇంటికి తిరిగి వెళ్తుండగా వాళ్ల బైక్‌ను ఆటో ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్రంగా గాయాలయ్యాయి. టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం.. మల్లయ్యపేటకు చెందిన 19ఏళ్ల యువతి ఈ నెల 19న ఇంటి నుంచి రాజేంద్రనగర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లింది. అయితే, ఇంటికి తిరిగి రాకపోవడంతో శనివారం వన్‌టౌన్ పోలీసులకు సంబంధీకులు ఫిర్యాదు చేశారు.

నూతన డీజీపీని కలిసిన ఎమ్మెల్యే బత్తుల



కోరుకొండ, జూన్ 22: ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ ద్వారకా తిరుమలరావును ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శనివారం డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమలరావు నాయకత్వంలో రాష్ట్ర పోలీస్ శాఖ సమర్థవంతంగా పని చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 22: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యంలో శనివారం నగరంలో యూటీఎఫ్ డైరీని రీజియన్ ఉపవిద్యాశాఖ అధికారి నారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నగర శాఖ అధ్యక్షుడు జీవీవీ. అప్పారావు, ప్రధాన కార్యదర్శి జేవీవీ.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి ఎన్.రవిబాబు, సహాధ్యక్షుడు ఎం.నరేష్, కోశాధికారి ఎస్.తేజ విజయ్ కుమార్, ఎస్‌వీ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌వో, మంత్రి గొట్టిపాటిలకు ఆదిరెడ్డి సత్కారం



రాజమహేంద్రవరం సిటీ, జూన్ 22: అసెంబ్లీ సమావేశం అనంతరం శనివారం సీఎస్‌వో, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు.

పార్కుల్లో సౌకర్యాలు మెరుగుపర్చండి

లాలాచెరువు పార్కు పరిశీలనలో కమిషనర్ దినేష్‌కుమార్

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 22: పార్కుల్లోని సౌకర్యాలు మెరుగుపరిచి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాజమహేంద్రవరం కమిషనర్ దినేష్ కుమార్ ఆదేశించారు. నగరంలోని దానవాయిపేట గాంధీ పార్కు, లాలాచెరువు చిల్డ్రన్ పార్కు, క్వారీ జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహ నిర్మాణం తదితర అభివృద్ధి పనులను శనివారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా పార్కులను అభివృద్ధి చేస్తామని చెప్పారు. క్వారీ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కంబాలచెరువు పార్కుకు వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని కాంట్రాక్టరు,సంబంధిత అధికారులను ఆదేశించారు.

పీడీఎస్‌యూ పోస్టర్ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 22 : విజయవాడలో ఈనెల 29వ తేదీన జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు. రాజమహేంద్రవరంలోని మావో భవన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్యాసాధన కోసం, ప్రభుత్వ విద్యా పరిరక్షణకు పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నిరంతరం ఉద్యమిస్తున్నదన్నారు. ఇందులో భాగంగా విజయవాడలో నిర్వహిస్తున్న రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని కోరారు.

కోరుకొండలో భక్తులు గిరి ప్రదక్షిణలు

కోరుకొండ, జూన్ 22: జ్యేష్ఠమాసం ఏరువాక పౌర్ణమి సందర్భంగా శనివారం భక్తులు కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణ చేశారు. ఉదయం 6గంటల నుంచి ఆలయ ముఖద్వారం నుంచి వందలాది మంది భక్తులు ప్రదక్షిణలు చేశారు. వీరందరికి కొండ దిగువన స్వామి వారి పాదాల వద్ద తీర్థప్రసాదాలు అందజేశారు.

వేగులమ్మకు పున్నమి పూజలు.. నర్సాపురం గ్రామదేవత వేగులమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయప్రాంగణం వద్ద భక్తులకు అన్నసమారాధన జరిగింది. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన గణపతి స్వామి వేడుకలు

రాజమహేంద్రవరం కల్చరల్ జూన్ 22: గౌతమీ జీవకారుణ్య సంఘం ఆవరణలోని విజయ సంపత్ గణపతి స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ నెల 19నుంచి 21వ తేదీ వరకు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాలను దేవదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ సుబ్బారావు, కార్యనిర్వహణాధికారి వీవీ పల్లంరాజు పర్యవేక్షించారు.

తాళ్లపూడిలో యువకుడి ఆత్మహత్య

తాళ్లపూడి/దివాన్‌చెరువు, జూన్ 22: మండల కేంద్రం తాళ్ల పూడిలో శనివారం ఓ యువకుడు ఉరి పోసు కుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివ రాల ప్రకారం.. ఆచంట వీరాస్వామి(26) దివాన్‌చెరువు గ్రామం నుంచి వచ్చి తాళ్లపూడిలోని ఓ భోజన హోటల్లో మాస్టర్‌గా పని చేస్తూ ఇక్కడే అద్దెకు ఉంటున్నాడు. అతడికి రెండేళ్ల క్రితం వివా హమైంది. వారికి ఓ కుమారుడు ఉండగా, ప్రస్తుతం భార్య గర్భిణీ కావడంతో పుట్టింటిలో ఉంటోంది. వీరాస్వామి ఏడు నెలలుగా అత్తవారింటి వద్ద ఉంటున్నట్టు తెలిసింది. రుణాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో వీరాస్వామి ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. మృతుడి తండ్రి సుందరయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నా మని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ శ్యాం సుందర్ తెలిపారు.



నూతన కలెక్టర్ ప్రశాంతి



బదిలీ కలెక్టర్ మాధవీలత



పైడిమెట్ట ఎత్తిపోతల పథకం



అసెంబ్లీలో సీఎం చంద్రబాబుకు సమస్యను విన్నవిస్తున్న ముప్పిడి

సాగునీటికి..నిధులివ్వండి సార్!

- శిథిలావస్థకు చేరిన ఐదు ఎత్తిపోతల పథకాలు
- సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ముప్పిడి
- రూ.21.32 కోట్లు నిధులు ఇవ్వాలని విన్నపం

కొవ్వూరు, జూన్ 22 : కొవ్వూరు నియోజకవర్గంలో మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కోరినట్టు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో శనివారం చంద్రబాబును కలిసి నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాల పరిస్థితిని వివరించినట్టు చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా ఎత్తిపోతల పథకాల పట్ల నిర్లక్ష్యం వహించడంతో మోటార్లు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయన్నారు. నియోజకవర్గంలోని కుమారదేవం, పైడిమెట్ట,బ్రాహ్మణగూడెం, చాగల్లు, వేగేశ్వరపురం ఐదు ఎత్తిపోతల పథకాలు పరిధిలో 17940 ఎకరాల ఆయకట్టు సాగులో ఉందన్నారు. ఐదు పంపింగ్ స్కీమ్‌ల మరమ్మతులకు సంబంధించి రూ.21.32 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరానన్నారు. కుమారదేవం పంపింగ్ స్కీమ్‌కు రూ.7.62 కోట్లు, పైడిమెట్ట పంపింగ్ స్కీమ్‌కు రూ. 5.30 కోట్లు, బ్రాహ్మణగూడెం పంపింగ్ స్కీమ్‌కు రూ. 1.75 కోట్లు, చాగల్లు పంపింగ్ స్కీమ్‌కు రూ.1.55 కోట్లు, వేగేశ్వరపురం పంపింగ్ స్కీమ్‌కు రూ.5.10 కోట్లతో ప్రతిపాదనలు చేయించి చంద్రబాబుకు అందజేశారు. నిధులు మంజూరు చేస్తే నియోజకవర్గంలో సుమారు 19940 ఎకరాల సాగు భూమికి నీరందుతుందన్నారు.

సమస్యల్లో పైడిమెట్ట

తాళ్లపూడి : పైడిమెట్ట ఎత్తిపోతల పథకం సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతోంది. తాళ్లపూడి మండలంలో అప్పటి టీడీపీ ప్రభుత్వంలోని ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణబాబు హయాంలో పైడిమెట్ట ఎత్తి పోతల పథకం ఏర్పాటు చేశారు. ఆ పథకం నిర్వహణ గత ఐదేళ్లుగా గాలికొదిలేశారు.దీంతో పంపహౌస్‌లోని మోటార్లు శిథిలావస్థకు చేరాయి. మోటార్లు ఎప్పుడు ఇబ్బంది పెడతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు లక్షల్లో బకాయిలు ఉన్నట్టు సమాచారం. ఆయకట్టు పరిధిలో నీటితీరువా బకాయిలు పేరుకు పోయాయి.ఇప్పటి వరకూ పైడిమెట్ట ఎత్తిపోతల పథ కం అధ్యక్షుడిగా ఉన్న వెంకటేశ్వరరావు రాజీనామా చేశారు.

ధరల నియంత్రణపై దృష్టి పెట్టండి

అధికారులకు జేసీ తేజ్‌భరత్ ఆదేశం

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 22 : కూరగాయల ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్‌భరత్ సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. జేసీ తన ఛాంబర్‌లో శనివారం ధరల నియంత్రణ కమిటీతో సమావేశం నిర్వహించారు. రైతుబజార్లు, కూరగాయల మార్కెట్లలో నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఆహారభద్రత అధికారులు, లీగల్‌మెట్రాలజీ అధికారులు ముమ్మరంగా తనిఖీలు జరపాలన్నారు. కూరగాయల సరఫరాదారులను గుర్తించి రైతులకు లాభసాటిగా, వినియోగదారులకు సరసమైన ధరలకు కూరగాయలను అందించే ప్రయత్నం చేపట్టాలన్నారు. హార్టికల్చర్ డిపార్టుమెంట్ డేటా ప్రకారం జిల్లాలోని స్థానిక కూరగాయల లభ్యత, రైతుల నుంచి కూరగాయలను ఎస్టేట్ ఆఫీసర్లు, డ్వాక్రా సంఘాల ద్వారా రైతుబజార్లలో విక్రయించే మార్గాలపై సమాచారం అందజేయాలన్నారు. టమోటా,ఉల్లిపాయలు, ఇతర కూరగాయలు సమీపంలోని హోల్‌సేల్ మార్కెట్లు, ఇతర జిల్లాల నుంచి టమోటా, ఉల్లిపాయలు తదితర కూరగాయల సేకరణ ధరల వివరాలతో నివేదిక అందించాలని స్పష్టం చేశారు. పౌరసరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో నిర్మించిన జగన్ ప్యాలెస్ ఇది.. నిర్మాణం చూస్తే రుషికొండను తలపించేలా ఉంది మరి.. ఈ ఇంద్రభవనం ఎందుకో తెలుసా.. ఇది జిల్లా వైసీపీ కార్యాలయంగా చెబుతున్నారు..



రుషికొండను.. తలపించేలా!?

పేదల బిడ్డ జగన్‌కు జిల్లాకో ప్యాలెస్

- ఆర్‌అండ్‌బీ స్థలంలో అక్రమ నిర్మాణం
- రాజమండ్రిలో మరో ఇంద్రభవనం
- ఏడాదికి కేవలం రూ.వెయ్యి లీజు
- గత ఫిబ్రవరిలో జీవో విడుదల
- ఏడాదిలోనే పూర్తయిన భవనం
- అనుమతులకు దరఖాస్తు లేదు
- ఇష్టారాజ్యంగా సాగిన నిర్మాణం
- కన్నెత్తి చూడని అధికారులు
- కూటమి విజయంతో ఆగిన పనులు

రాజమహేంద్రవరం, జూన్ 22 (ఆంధ్రజ్యోతి) : రుషికొండను తలపించే మరో ఇంద్రభవనం.. ఎక్కడైనా వైసీపీ భవనం అంటే అలా ఉండాల్సిందే మరి.. పెద్ద భవనం చూసిన వెంటనే ఇదీ వైసీపీ కార్యాలయంలా ఉంది అనేంతగా.. రాజమహేంద్రవరంలో వైసీపీ జిల్లా కార్యాలయాన్ని చూస్తే అలాగే అనిపిస్తుంది.. ఇప్పటి వరకూ చరిత్రలో ఏ అధికార పార్టీ చేయని విధంగా వైసీపీ తన కార్యాలయాలు నిర్మించింది.. పోనీ వీటికి అనుమతులు ఉన్నాయా అంటే అదీ లేదు.. ఎవడ్రా మనల్ని అపేది అంటూ కనీసం అనుమతులకు దరఖాస్తు చేయకుండా కోట్లాది రూపాయలతో భారీ భవనం నిర్మించేశారు. అధికారులు మాత్రం చేసేది లేక చూస్తూ ఊరుకున్నారు.

వైసీపీ అక్రమ బాగోతం..

వైసీపీ అక్రమ బాగోతం మరొకటి బయట పడింది. ఐదేళ్లలో పేదలకు సెంటు స్థలంలో ఇంటిని నిర్మించి ఇవ్వలేని వైసీపీ ఏకంగా ఏడాదిలో సుమారు వంద కోట్ల విలువైన 2 ఎకరాల ప్రభుత్వ స్థలంలో తన పార్టీ జిల్లా కార్యాలయాన్ని నిర్మించింది. ఎంతలా అంటే ఆ భవనాన్ని చూస్తే నివ్వెరపోవడం ఖాయం. రుషికొండపై జగన్ నిర్మించిన భవనంలా ఉంది. రాజమహేంద్రవరం నగరం నడిబొడ్డున ఈ భవన నిర్మాణం సాగింది. ఈ భవనానికి ఒక పక్కన ఆర్ట్స్ కాలేజీలో హెలీ ప్యాడ్ ఉండడం కూడా గమనార్హం. అక్కడ హెలీ ప్యాడ్ దిగి నడుచుకుంటూ జిల్లా కార్యాలయంలోకి వచ్చేయవచ్చు. ఇలా అన్ని హంగులూ చూసుకుని భవన నిర్మాణం అయితే చేశారు కానీ కనీస అనుమతుల్లేకుండా భవన నిర్మాణం ఎలా ముందుకు సాగిందనేది ప్రశ్నార్థకంగా మారింది. అధికారం తమ చేతుల్లో ఉంది కదా అని కనీస నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా నిర్మించేశారు.

రెండెకరాలు.. లీజు వెయ్యి..

వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి అధికారం శాశ్వతం అనుకున్నట్టున్నారు. రాష్ట్రంలో పలు చోట్ల ప్యాలెస్‌లతో పాటు జిల్లా హెడ్ క్వార్టర్లలో వైసీపీ కార్యాలయాలను ఇంద్రభవనాల్లా నిర్మించేశారు. వైసీపీ జిల్లా కార్యాలయం కోసం వైసీపీ ప్రభుత్వం రాజమహేంద్రవరంలోని ఆర్‌అండ్‌బీకి చెందిన రెండు ఎకరాల భూమిని కేటాయిస్తూ గతేడాది ఫిబ్రవరిలో జీవో ఇచ్చింది. ఏడాదికి కేవలం రూ.1000లు చెల్లించేలా లీజుకు తీసుకున్నట్టు అందులో పేర్కొంది. ఇది ఆర్‌అండ్‌బీ కార్యాలయాలు, గెస్ట్‌హౌస్‌ల ఆవరణలో ఉండడం గమనార్హం.ఈఈ కార్యాలయం, డీఈ కార్యాలయం, రెండు గెస్ట్‌హౌస్‌లు, ఆర్‌అండ్‌బీ క్వార్టర్లు ఉన్నాయి. వైసీపీ కార్యాలయానికి వెళ్లాలంటే ఆర్‌అండ్‌బీ ఆవరణ ప్రధాన గేటుగుండానే వెళ్లాలి. ముందు సెంట్రల్ జైలుకు సంబంధించిన భూమి కోసం వైసీపీ నేతలు ప్రయత్నించారు. అక్కడ స్థలం తక్కువగా ఉండడంతో ఆర్‌అండ్‌బీ స్థలంపై కన్నేశారు.. నాడు అధికార పార్టీ తలచుకుంటే అడ్డేముంది అనుకున్నదే తడవుగా ఆర్‌అండ్‌బీ స్థలం లీజుకు జీవో విడుదల చేశారు.ఇది రాజ మహేంద్రవరం నడిబొడ్డులో ఉంది. రెండెకరాలు సుమారు రూ.100 కోట్లకు పైనే ఉంటుంది. బయట వక్తులకు లీజుకు ఇస్తే నెలకూ సుమారు రూ.లక్షపైనే ఆదాయం వస్తుంది..అటువంటిది వైసీపీ కేవలం ఏడాదికి వెయ్యి లీజుకు 36 సంవత్సరాలకు తీసుకుంది. ఈ స్థలం వైసీపీకి కేటా యించే సమయంలో ఇక్కడి ఆర్‌అండ్‌బీ అధికారు లకు కనీస సమాచారం లేదు.ఇప్పటికీ వారికి ఏ విధమైన సమాచారం లేనట్టు చెబుతున్నారు.కానీ కార్యాలయ భవనం మాత్రం రుషికొండ భవనాన్ని తలపించేలా ఇంద్రభవనంలా నిర్మించారు. పను లు దాదాపుగా పూర్తి కావొచ్చాయి. కానీ భవనం నిర్మించిన భవనానికి ఏ విధమైన అనుమతులు లేకపోవడం గమనార్హం.

నిర్మాణానికి దరఖాస్తు లేదు..

రాజమహేంద్రవరంలో పెద్ద భవనాలు నిర్మించాలంటే రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (రుడా) అనుమతులు తప్పని సరి. కానీ ఇంత వరకూ కనీసం దరఖాస్తు కూడా చేయలేదు.తమకు ఎటువంటి దరఖాస్తు రాలేదని రుడా,మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన సిటీ ప్లానింగ్‌కు సంబంధించిన అధికారులు చెబుతున్నారు. వైసీపీ నేతలు కనుసన్నల్లోనే ఇది జరిగింది. ఈ భవన నిర్మాణానికి ఎంత సొమ్ము అవసరమనే అంచనా .. మెటీరియల్ ఎక్కడి నుంచి వచ్చిందో ఎవరికీ తెలియదు. వేరే ప్రాంతం నుంచి వచ్చిన వారే పనుల పర్యవేక్షణ చూశారు. టీడీపీ-జనసేన- బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ కేవలం ఓ సెక్యూరిటీ గార్డు మాత్రమే ఉంటున్నారు. పనులు ఆగిపోయాయి.చాలా అద్భుతంగా నిర్మించారు. పేదలకు గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను ఇవ్వడానికి లబ్ధిదారులను అష్టకష్టాల పాలుజేసిన పేదల బిడ్డ జగన్ తన కోసం మాత్రం కోట్లాది రూపాయలతో జిల్లాకో ప్యాలెస్ నిర్మించుకున్నారు.జగనన్న కాలనీల్లో సెంటు భూమిలో ఇంటిని నిర్మించి ఇవ్వలేని వైసీపీ ప్రభుత్వం తన కార్యాల యం కోసం ఏకంగా ఏడాదిలోనే పెద్దభవనాన్ని నిర్మించడం గమనార్హం.

భవన నిర్మాణంపై చర్యలు తప్పవు..



అనుమతుల్లేకుండా భవనం నిర్మించడం దారుణం.. నాడు అధికార పార్టీ అయిఉండి ఇలా చేస్తే ఎలా.. ఆ నాయకులు అనుమతుల్లేకుండా భవన నిర్మాణం చేసి ప్రజలకు ఏం చెప్పాలనుకుంటున్నారు.. నాడు వైసీపీ దుర్మార్గ పాలనకు ఈ ఘటనా ఒక నిదర్శనమే.. ఈ భవన నిర్మాణంపై చర్యలు తప్పవు. - **గన్ని కృష్ణ, గుడా మాజీ చైర్మన్, రాజమహేంద్రవరం**

తూర్పు కలెక్టర్‌గా ప్రశాంతి

జీఏడీకి రిపోర్టు చేయాలని మాధవీలతకు ఉత్తర్వులు

రాజమహేంద్రవరం, జూన్ 22 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరి జిల్లా నూతన కలెక్టర్‌గా పి.ప్రశాంతి నియమితులయ్యారు.ఈ మేరకు ప్రభుత్వం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత కలెక్టర్ కె.మాధవీలతను బదిలీ చేసి పోస్టింగ్ ఇచ్చే వరకూ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ)కు రిపోర్టు చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది. కొత్తగా ఏర్పడిన తూర్పుగోదావరి జిల్లాకు తొలి కలెక్టర్‌గా మాధవీలత నియమితులయ్యారు. 2022లో కొత్త జిల్లాల విభజన నేపథ్యంలో ఏప్రిల్ మొదటి వారంలో ఆమె జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. రెండేళ్ల మూడు నెలలు ఇక్కడ ఆమె కలెక్టర్‌గా ఉన్నారు అధికార వైసీపీకి బాగా దగ్గరగా ఉన్నారనే ఆరోపణలున్నాయి. అధికార వైసీపీ ఏం చెబితే అది చేశారనే అపవాదు ఉంది. జిల్లాలో అంతా తానుగా వ్యవహరించారనే ప్రచారం ఉంది. జిల్లాకు రెండో కలెక్టర్‌గా 2014 బ్యాచ్‌కు చెందిన మహిళా ఐఏఎస్ అధికారి పి.ప్రశాంతి రావడం గమనార్హం. భీమవరం కేంద్రం ఏర్పడిన పశ్చిమగోదావరి జిల్లా మొదటి కలెక్టర్‌గా ఆమె పనిచేశారు. తూర్పుగోదావరి జిల్లా రెండో కలెక్టర్‌గా స్థానం దక్కించుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఆమె బాగా పనిచేశారనే వాదన ఉంది. సార్వత్రిక ఎన్నికల ముందు వైసీపీ నేతలు చెప్పినవాటికి తలూపకపోవడంతో ఫిబ్రవరి నెలలో ఆమెను ఎన్నికల ముందు ఆకస్మికంగా బదిలీ చేశారు. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా నియమించారు. టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో ఆమె తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు.

అల్లూరు సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా దినేశ్‌కుమార్



పాడేరు, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత బదిలీ అయ్యారు.ఆమె స్థానంలో ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న ఏ.ఎస్.దినేశ్‌కుమార్‌ను నియమించారు. విజయసునీతను జీఏడీలో రిపోర్టు చేయాలని సూచించారు.ఎన్నికల ముందు (ఫిబ్రవరి 14న) జిల్లా కలెక్టర్ల బదిలీల్లో భాగంగా ఇక్కడ కలెక్టర్‌గా పనిచేస్తున్న సుమిత్‌కుమార్‌ను పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు.ఆయన స్థానంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ ఎం.విజయసునీతను నియమించారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆమె సుమారు నాలుగు నెలల పాటు పనిచేశారు.

ధాన్యం బకాయి రూ.202 కోట్లు



రాజమహేంద్రవరంరూరల్,జూన్ 22 : రబీ సీజన్‌లో ఆర్‌బీకేల ద్వారా రైతులు అమ్మిన ధాన్యంకు సంబంధించి సొమ్ములందక రైతులు ఆందోళన చెందుతు న్నారు. ప్రభుత్వం మారడంతో తమ పరిస్థితి ఏమిటని ఆవేదన చెందుతు న్నారు. గత రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 23,082 మంది రైతుల నుంచి రూ. 498.74 కోట్ల విలువైన 2,28,463.04 మెట్రిక్ టన్నుల ధాన్యం ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేశారు. అయితే రూ.296.31 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలకు జమ చేశారు. ఇంకా రూ. 202.43 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. మండలాల వారీగా బకాయిలు ఇలా ఉన్నాయి.అనపర్తి రూ.82 లక్షలు, బిక్కవోలు రూ.95 లక్షలు, చాగల్లు రూ12.37 కోట్లు, దేవరపల్లి రూ10.97 కోట్లు, గోకవరం రూ.29 లక్షలు, గోపాలపురం రూ.7.88 కోట్లు, కడియం రూ.9.43 కోట్లు, కోరుకొండ రూ.1.7 కోట్లు, కొవ్వూరు రూ.17.72 కోట్లు, నల్లజర్ల రూ.5.35 కోట్లు, నిడదవోలు 33.69 కోట్లు, పెరవలి రూ. 24.53 కోట్లు, రాజమహేంద్రవరం రూరల్ రూ.50 లక్షలు, రాజానగరం రూ.2.72 కోట్లు, రంగంపేట రూ.35 లక్షలు, సీతానగరం రూ.10.36 కోట్లు, తాళ్లపూడి రూ.19.69 కోట్లు, ఉండ్రాజవరం రూ.42.89 కోట్లు రైతులకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. అధికారులను ప్రశ్నించగా రబీ సీజనుకు సంబంధించి రూ.202.43 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉందన్నారు.త్వరలో రైతుల ఖాతాకు జమవుతాయన్నారు.

రేపటి నుంచి ప్రజాసమస్యల పరిష్కార వేదిక

రాజమహేంద్రవరం సిటీ/రూరల్, జూన్ 22: జిల్లాలో ఈ నెల 24 వ తేదీ నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్ నుంచి ప్రకటన విడుదల చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మార్చి నెల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం నిలుపుదల చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రజల నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా చేపట్టనున్నట్టు తెలిపారు. గతంలో నిర్వహించిన స్పందన స్థానంలో పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. పౌరులు 1902 హెల్ప్ లైన్‌కు కాల్ చేయవచ్చునన్నారు.

బీసీ స్టడీ సర్కిల్‌లో డీఎస్సీ ఉచిత శిక్షణ

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 22 : మెగా డీఎస్సీ -2024 పరీక్షకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు రాజమహేంద్రవరంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పిల్లి సత్యరమేష్ శనివారం తెలిపారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఉచిత శిక్షణకు ఈనెల 30 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 10వ తరగతి, ఇంటర్, ఎస్‌జీటీ టెట్ క్వాలిఫైడ్, రెండు పాస్‌పోర్టు ఫొటోలు, సెల్ఫ్ అడ్రస్ కవర్, సర్టిఫికెట్ జిరాక్సులతో డైరెక్టర్, ఏపీ బీసీ స్టడీ సర్కిల్, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సమీపంలో,రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా అనే చిరునామాకు దరఖాస్తులు చేయాలన్నారు.08832421129 నెంబరులో సంప్రదించాలన్నారు.




గోదారిలో మంచినీటి పైప్‌లైన్ పరిశీలించి.. నీటి నాణ్యత చూస్తున్న కమిషనర్

పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయండి

మునిసిపల్ అధికారులకు కమిషనర్ ఆదేశం

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 22 : రాజమహేంద్రవరంలోని నీటి సరఫరా కేంద్రాలన్నింటిని నిబంధనల మేరకు శుభ్రం చేయాలని కమిషనర్ దినేష్ కుమార్ ఆదేశించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నమోదవుతున్న డయేరియా కేసుల నేపథ్యంలో కమిషనర్ అప్రమత్తమయ్యారు. నగరపాలక సంస్థ ప్రధాన మంచినీటి విభాగాన్ని తనిఖీ చేశారు. ఇంటేక్ పాయింట్,క్లారిఫైయర్స్, ఫిల్టర్ హౌస్,పైప్‌లైన్లను పరిశీలించారు. నగరంలో ఎట్టి పరిస్థితుల్లో నీటి కాలుష్యం లేకుండా జాగ్రత్తపడాలన్నారు. నగరంలో కొన్ని నీటి కుళాయి కనెక్షన్లు కాలువల్లో ఉన్నాయని వాటిని వెంటనే బయటకు పెట్టాలని ఆదేశించారు. అనంతరం తాగునీటి నాణ్యతను కమిషనర్ పరిశీలించారు. ఆయన వెంట కార్పొరేషన్ ఎస్ఈ జి.పాండురంగారావు, ఈఈ మదర్‌షా ఆలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చం ద్రశేఖర్, అసిస్టెంటు ఇంజనీరు శ్రీధర్ ,వాటర్ వర్క్సు సిబ్బంది పాల్గొన్నారు.

రైలు దిగేదెలా.. ఎక్కేదెలా!



టైల్స్ లేని రెండో ప్లాట్‌ఫాం



మరమ్మతులకు గురైన ట్రాక్

ట్రాక్ ఓకే.. ప్లాట్ ఫాం చూస్తే షాకే..

- రెండో ప్లాట్‌ఫాంపై పూర్తికాని పనులు
- భద్రత గాలికి వదిలేసి క్లియరెన్స్
- ప్రయాణికుల రైళ్లు నడపడం కష్టమే
- రైల్వే అధికారుల తీరుపై విస్మయం
- రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో ఇదీ తీరు

రాజమహేంద్రవరం, జూన్ 22 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో ట్రాక్‌ల మరమ్మతుల విషయంలో రైల్వే అధికారుల తీరుపై ప్రయాణికులు విస్తుపోతున్నారు. సగం గీకిన గుండు మాదిరిగా ఆపేసిన పనులను ఎప్పటికి పూర్తి చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ట్రాక్ పనులు పూర్తయినా ప్లాట్‌ఫాం పనుల్లో ఆలస్యం వల్ల రైళ్ల రాక పోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది.ప్రయాణికుల భద్రత గాలికొదిలేస్తూ క్లియరెన్స్ ఇవ్వడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. రైల్వే స్టేషన్‌లో మొత్తం ఐదు ప్లాట్‌ఫాంలు(ట్రాక్‌లు) ఉన్నాయి.రెండో ప్లాట్ ఫాంపై పనుల నిమిత్తం రాక పోకలు ఆపేశారు. నాలుగు, ఐదు ప్లాట్‌ఫాంలపై పూర్తి స్థాయిలో సదుపాయాలు లేవు. కేవలం ఒకటి, మూడు మాత్రమే ప్రస్తుతం పూర్తిగా అందుబాటులో ఉన్నాయి. ఎన్ఎస్‌జీ గ్రేడ్-2 రైల్వే స్టేషన్లో ఇదీ ప్రస్తుత దుస్థితి.

నెలరోజులు రెండో ప్లాట్‌ఫాం మూసివేత

గత నెల 6న గూడ్స్ రైలు రెండో ప్లాట్‌ఫాం వద్ద పట్టాలు తప్పిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజున విజయవాడ నుంచి డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ నేతృత్వంలో ఉన్నతస్థాయి అధికారుల బృందం వచ్చి ట్రాక్‌లను క్షుణ్ణంగా పరిశీలించింది. ఒకటి, రెండో ప్లాట్‌ఫాంల ట్రాక్‌లను పూర్తిగా మార్చాలని నిర్ణయించింది. ఆ మేరకు అదే నెల 18వ తేదీన రెండో ట్రాక్ మరమ్మతు పనులు ఆరంభించారు. అవి పూర్తి కావడానికి 25 రోజులు పడుతుందనే అంచనాతో ఆ ట్రాక్‌పై రైళ్ల రాక పోకలు నిలిపివేశారు. అనుకున్న సమయానికి పనులు పూర్తి కాకపోవడంతో మరో ఐదు రోజులు ట్రాక్ మూసి వేత పొడిగించారు. మొత్తం నెల రోజుల తర్వాత.. ఈ నెల 16వ తేదీ నుంచి ట్రాక్‌పై రైళ్లు నడుపుకోవచ్చని ఇంజనీరింగ్ అధికారులు ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇచ్చారు.

ఇంకనూ పూర్తికాని పనులు..

ట్రాక్ మరమ్మతు పనుల నిమిత్తం ట్రాక్టర్లు, యంత్రాలు ప్లాట్ ఫాంపైకి రావడంతో ప్లాట్‌ఫాంపై టైల్సు దెబ్బతిన్నాయి. వాటిని మార్చాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ పనులు పూర్తి చేయకుండా ప్రయాణికుల రైళ్లను నడిపేసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారు. ప్లాట్‌ఫాం ముందు భాగంలో టైల్సు తొలగించడం, కొత్త టైల్సు ఇసుక వంటి మెటీరియల్ ప్లాట్‌ఫాంపై ఉండడంతో ప్రయాణికులు రైళ్లు ఎక్కి దిగే సమయంలో ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. లగేజీని తీసు కెళ్లే క్రమంలో కూడా ఇబ్బందులు తప్పవు. హడావుడిలో ఎవరైనా పొరబాటున రైలు కింద పడితే ఊహించని ఉపద్రవం ముంచుకొచ్చినట్టే. ఇవేమీ ఆలోచించకుండా ఇంజనీరింగ్ అధికారులు క్లియరెన్స్ ఇచ్చేశారు. వాస్తవానికి ప్లాట్‌ఫాంపై టైల్సు అతికించే పని మూడు రోజుల్లో పూర్తవుతుంది. ట్రాక్ పని పూర్తయిన తర్వాత సుమారు వారం వాటర్ క్యూరింగ్ చేశారు. ఆ సమయం లో ప్లాట్ ఫాం పనులను పూర్తి చేయవచ్చు. కానీ ఎందు కనో ఆ దిశగా ఆలోచన చేయలేదు. దీంతో ట్రాక్ పనులు పూర్త యిపోయినా కేవలం గూడ్స్ రైళ్లు నడపడానికి మాత్రమే వీలు కలిగింది.రెండో ప్లాట్‌ఫాం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తేగానీ మొదటి ప్లాట్‌ఫాం పనులు చేపట్టడానికి వీలులేదు. రెండో ప్లాట్‌ఫాం పూర్తిగా అందుబాటులోకి రావడానికి సమయం పడుతుండడంతో మొదటి ట్రాక్ పనులు ఆలస్యమవుతున్నాయి.

ఐదు ప్లాట్‌ఫాంలు ఉన్నా..

రాజమండ్రి రైల్వే స్టేషను గుండా రోజుకు 160కిపైగా రైళ్లు ప్రయాణిస్తుంటాయి. ఇప్పటికే రెండో ట్రాక్‌పై నెలకి పైగా రాకపోకలు నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. 4,5 ప్లాట్‌ఫాంలు ఉన్నా వాటిపై పూర్తి స్థాయి లో సదుపాయాలు కల్పించలేదు. ప్లాట్‌ఫాంపై షెడ్లు, కోచ్‌ల నెంబర్లు తెలిపే సైన్ బోర్డులు వంటివి నేటికీ ఏర్పాటు చేయలేదు. దీంతో వర్షం వస్తున్నప్పుడు ఈ ప్లాట్‌పాంలపై రైళ్లను నిలిపితే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడతారు.రోజుకు 10 వేల మం దికిపైగా రాక పోకలు సాగించే రైల్వే స్టేషన్‌లో మర మ్మతు పనుల్లో సమన్వయ లోపం, జాప్యంపై ఉన్నతాధికారులు దృష్టి సారించడం తక్షణ అవసరంగా కనిపిస్తోంది.

రుతుక్రమంపై అవగాహన అవసరం

డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సంధ్య



విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లు అందిస్తున్న డాక్టర్ సంధ్య

నల్లజర్ల, జూన్ 22: యుక్త వయస్సులో వచ్చే మార్పులతోపాటు రుతుక్రమంపై బాలికలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సంధ్య అన్నారు. శనివారం నల్లజర్ల హైస్కూల్లో ఆమెన్ ట్రస్ట్ బాలికల రుతుక్రమంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి బాలికలకు శానిటరీ ప్యాడ్ల అందించింది. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతూ రుతుక్రమం సహజ ప్రక్రియ అని, దీనిపై బాలికలు, మహిళలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్, ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఇవాంజలిన్ అశోక్, జీవీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



కొవ్వూరు సీఐ జగదీశ్వరరావు

కొవ్వూరు, జూన్ 22: దొంగతనాల నియంత్రణకు పట్టణంలోని వ్యాపార సంస్థల నిర్వాహకులు తమ సంస్థల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ వి.జగదీశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ పట్టణంలో రాత్రుళ్లు దొంగతనాలు జరుగుతున్నాయని, షాపింగ్ మాల్స్, జ్యూయలరీ షాప్స్, ఫంక్షన్ హాల్స్, ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల, బయట రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీని వల్ల ఆగంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించి దొంగలను త్వరగా గుర్తించవచ్చునన్నారు. అలాగే లైసెన్సు లేని, మైనార్టీ తీరని వారికి బైక్‌లు, మోటారుసైకిళ్లు ఇవ్వరాదన్నారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు దగ్గరుంచుకోవాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సు పొందాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని సీఐ జగదీశ్వరరావు సూచించారు.

ఘనంగా కంఠమణి రామకృష్ణారావు పుట్టినరోజు



కేక్ కట్‌చేస్తున్న ద్విసభ్య కమిటీ సభ్యుడు రామకృష్ణారావు

కొవ్వూరు, జూన్ 22: టీడీపీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణారావు జన్మదిన వేడుకలను కార్యకర్తలు, నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో కేక్ కట్‌చేశారు. మరో సభ్యుడు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, అర్బన్‌బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, నియోజకవర్గంలోని మూడు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బస్టాండ్ సెంటర్‌లో అన్నా క్యాంటిన్ వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో కంఠమణి వెంకటనారాయణ, సూరపనేని చిన్ని, దాయన రామకృష్ణ, వట్టికూటి వెంకటేశ్వరరావు, సూర్యదేవర రంజిత్, కంఠమణి సుభాష్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, అర్జిల్లి రామకృష్ణ, మద్దిపాటి సత్యనారాయణ, మద్దుల సత్యనారాయణ, ఆకుల నగేష్, కంఠమణి చరణ్, పాలింపాటి చిన్నబాబు, మరపట్ల కళాధర్, వరిగేటి కాంతరాజు, యాగంటి చలపతిరావు, కాగిత రఘు, బర్ల శ్రీనివాసరావు, ఆకుల నగేష్, కంటిపూడి శ్రీనివాసరావు, గోపి, అక్కిన రాంబాబు,

దొమ్మేరు పీహెచ్‌సీలో జంగిల్ క్లియరెన్స్ పనులు

కొవ్వూరు, జూన్ 22: కొవ్వూరు మండలం దొమ్మేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. రోగుల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో ఏపుగా పెరిగిపోయిన జంగిల్స్, పిచ్చిమొక్కలను తొలగించాలని వైద్యాధికారి డాక్టర్ ఎస్.ధర్మరాజు పంచాయతీ పాలకవర్గాన్ని కోరారు. దీంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో వాటిని తొలగించి శుభ్రం చేస్తున్నారు. శనివారం ప్రారంభమైన ఈ పనులు మరో 23 రోజుల్లో ఆసుపత్రి ప్రాంగణమంతా శుభ్రం చేసేలా కార్యాచరణ రూపొందించినట్టు డాక్టర్ ధర్మరాజు తెలిపారు.

జాజి పూల అలంకరణలో బాల త్రిపుర సుందరి



కొవ్వూరు, జూన్ 22: కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో శ్రీబాలాత్రిపుర సుందరీ అమ్మవారిని జాజి పూలతో అలంకరించి విశేష పూజలు చేశారు. శనివారం జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా ఆలయార్చకులు అమ్మ వారిని జాజి పువ్వులతో అలంకరించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. సాయంత్రం లలితా సహస్ర నామ పారాయణం, సౌందర్యలహరి పారాయణం చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం



నల్లజర్లలో పాదయాత్ర చేస్తున్న దొరాజీ చౌదరి, స్థానిక నాయకులు

నల్లజర్ల, జూన్ 22: రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తే కాలి నడకన ద్వారకాతిరుమల చేరుకుంటానని మండలంలోని దుద్దుకురు గ్రామానికి చెందిన ముళ్ళపూడి దొరాజీచౌదరి మొక్కుకోవడంతో శనివారం మొక్కు చెల్లించేందుకు దుద్దుకురు నుంచి పాదయాత్రగా నల్లజర్ల మండలం చేరుకున్నారు. ముందుగా అనంతపల్లి వద్ద మాజీ ఎంపీపీ జమ్ముల సతీష్ ఆధ్వర్యంలో స్వాగత ఏర్పాటు చేశారు. అచ్చన్నపాలెం, నల్లజర్ల, దూబచర్ల గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలు పాదయాత్ర చేస్తున్న బృందానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కండెపు వెంకటరత్నం, యలమాటి శ్రీనివాసరావు, షేక్ మీరాసాహెబ్, కూచిపూడి ఉదయభాస్కర్, బేతిన అనిల్ పాల్గొన్నారు.

కసిరెడ్డి సీతారామయ్యకు సత్కారం



సీతారామయ్యను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

కొవ్వూరు, జూన్ 22: శివసాయి దామం కసిరెడ్డి సీతారామయ్యకు అమలాపురంలో సేవా పురస్కారం లభించిన సందర్భంగా ఆయనను కొవ్వూరు గోష్పాద క్షేత్రంలోని సంస్థ కార్యాలయంలో శనివారం సన్మానించారు. సంస్థ ఉపాధ్యక్షుడు పరిమి రాజేష్ మాట్లాడుతూ సీతారామయ్య ఆశయం ఎంతో గొప్పదన్నారు. రెడ్డి తాతయ్యబాబు మాట్లాడుతూ కొవ్వూరు పరిసర ప్రాంతాల్లోని ఆశ్రమాలకు, అనాథలకు, అనాథ మృతదేహాలకు సంస్థ తరపున దహన సంస్కారాలు చేస్తున్నట్టు చెప్పారు కార్యక్రమంలో నగళ్ళపాటి శ్రీనివాసరావు, కోట్ల సత్యనారాయణ, చలపాక గణేష్ నారా సుబ్రహ్మణ్యం, ర్యాలి శివబాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

29న జాతీయ లోక్ అదాలత్

కొవ్వూరు, జూన్ 22: ఈ నెల 29న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో జరుగనున్న ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన సివిల్, క్రిమినల్, వాహన ప్రమాద, చెక్ బౌన్స్ కేసులు, బీఎస్ఎన్ఎల్ బకాయి కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు రాజీ చేసుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకుని సమయం, డబ్బు ఆదా చేసుకోవాలన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

కొవ్వూరు ఎస్ఈబీ సీఐ శ్రీనివాసరావు

కొవ్వూరు, జూన్ 22: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిఒక్కరికి కృషి చేయాలని కొవ్వూరు ఎస్ఈబీ సీఐ జి.శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా శనివారం చాగల్లులోని ఎస్వీఆర్‌కే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదవ ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా ఎస్ఈబీ అధికారులకు సమాచారం అందించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్‌ను ఉన్నతంగా మలుచుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కేపీ పావని, అధ్యాపకులు, ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

దేవరపల్లి: గోపాలపురం హైస్కూల్లో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. దేవరపల్లి ఎస్ఈబీ సీఐ కేవీ స్వామి మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు లోనై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ సరదాగా మొదలై అలవాటుగా మారితే విచక్షణ కోల్పోతారని, దొంగతనాలకు పాల్పడడం, కుటుంబసభ్యులపై దాడులు చేయడం వంటి ప్రవర్తనకు గురవుతారన్నారు. ఇదిలా ఉండగా దేవరపల్లి మండలం సుబ్బరాయపురంలో 8 మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



గోపాలపురం హైస్కూల్లో డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న సీఐ స్వామి

ఎన్నికల్లో విధులకు వేతనాలు ఇప్పించాలి

గోపాలపురం ఎస్ఐకు ఫొటో, వీడియోగ్రాఫర్ల వినతి



ఎస్ఐ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

గోపాలపురం, జూన్ 22: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఫొటో, వీడియోగ్రాఫర్లకు వేతనాలు ఇప్పించాలని కోరుతూ ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు శనివారం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ఎస్ఐ సతీష్‌కుమార్‌కు అందించారు. అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఆయా స్క్వాడ్‌లలో రెవెన్యూ సిబ్బంది తమ సేవలు వినియోగించుకున్నారని, ఒక్కొక్క వీడియోగ్రాఫర్ 30 నుంచి 59 రోజుల పాటు రేయింబవళ్లు సేవలు అందజేశామని, అయితే తమకు రావలసిన పారితోషకాలు కొద్దిమొత్తంలో ఇచ్చి తహశీల్దార్ వనజాక్షి చేతులు దులుపుకున్నారన్నారు. తమకు రావలిసిన రూ.26 లక్షలు చెల్లించాలని, ప్రతిరోజు తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. దీనిపై పలుమార్లు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించలేదని వాపోయారు. దీంతో అధికారులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, తమకు రావలిసిన సొమ్ము చెల్లించకపోతే ఈ నెల 24న నిర్వహించనున్న మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేయనున్నామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

బయోవేస్ట్ ప్లాంట్‌ను తొలగించాలి

పల్లకడియంలో గ్రామస్థుల ఆందోళన

రాజానగరం, జూన్ 22: ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారిన బయోవేస్టేజ్ ప్లాంట్‌ను తక్షణమే తొలగించాలని కోరుతూ మండలంలోని పల్లకడియం గ్రామస్థులు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ చావా రమ్య, టీడీపీ నాయకులు అత్రు బ్రహ్మాజీ, కొండ సుబ్బారావు తదితరులు మాట్లాడుతూ జీవ వైద్య, సర్జికల్ వ్యర్థాలను దహనం చేసే సమయంలో ఈ ప్లాంట్ నుంచి వచ్చే వాయు కాలుష్యం వల్ల గ్రామస్థులు రోగాల బారిన పడుతున్నారని, దట్టమైన పొగలు గ్రామాన్ని కమ్మేస్తున్నాయన్నారు. ఈ ప్లాంట్ నుంచి వెలువడే కాలుష్యం వల్ల పశువులు కూడా మృత్యువాత పడుతున్నాయని ఆరోపించారు. సుమారు 20 ఏళ్ల కిందట చిన్నదిగా స్థాపించిన ఈప్లాంట్ ప్రస్తుతం సుమారు రెండున్నర ఎకరాల్లో విస్తరించిందని, పంచాయతీ అనుమతులు కూడా పొందలేదన్నారు. దీనికి చేరువలోనే గత ప్రభుత్వం జగనన్న కాలనీ ఏర్పాటులో భాగంగా 480 మంది లబ్ధిదారులకు నివాస స్థల పట్టాలు కూడా పంపిణీ చేసిందన్నారు. ఈ ప్లాంట్‌ను గ్రామం నుంచి తొలగించాలని గతంలో కాలుష్య నియంత్రణ మండలికి అనేక మార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. గ్రామస్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు ఇప్పటికైనా బయోవేస్టేజ్ ప్లాంట్‌ను తొలగించాలని కోరారు.



పల్లకడియంలో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్ : డీఈవో



చాగల్లు హైస్కూల్లో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో వాసుదేవరావు

చాగల్లు, జూన్ 22: విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదువుకుంటేనే భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదుగుతారని డీఈవో కె.వాసుదేవరావు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. పాఠాలు చదివించారు. పరీక్షల సమయంలోనే కాకుండా ప్రతిరోజు ఎప్పటి పాఠాలు అప్పుడు చదువుకుంటే ఒత్తిడి ఉండదని, చదువుపై మరింత ఆసక్తి కలుగుతుందన్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్వశిక్ష సీఎంవో శ్రీనివాసరావు, ఎంఈవో గురునాథం తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి వీల్ చైర్ వితరణ

నిడదవోలు, జూన్ 22: రోటరీ సెంట్రల్ సామాజిక సేవా కార్యక్రమల్లో భాగంగా నిడదవోలులోని చర్ల సుశీల వృద్ధాశ్రమానికి సీహెచ్ ఫణిశారద ఆర్థిక సహకారంతో వీల్ చైర్ అందించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు బొల్లా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దాతల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలతో పాటు విద్యాభివృద్ధికి రోటరీ సెంట్రల్ విశేష కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఛైన్లు రాజా, మాచర్ల మధుసూధనరావు, జీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

ఉండ్రాజవరం, జూన్ 22: మండలంలోని మోర్త నెం.2 పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు, యూటీఎఫ్ మండల నాయకుడు కె.వెంకటరత్నం ఆర్థిక సహాయంతో శనివారం నోట్ పుస్తకాలు, పలకలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉపాధి'కి తగ్గుతున్న బడ్జెట్ కేటాయింపులు

ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గ్రీష్మకుమార్



సమిశ్రగూడెంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న గ్రీష్మకుమార్

నిడదవోలు, జూన్ 22: కేంద్రం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు కుదించుకుపోతున్నాయని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మకుమార్ అన్నారు. మండలంలోని సమిశ్రగూడెం శివారున జరుగున్న ఉపాధి హామీ పనులను ఐఎఫ్‌టీయూ బృందం శనివారం పరిశీలించింది. ఈ సందర్భంగా గ్రీష్మకుమార్ మాట్లాడుతూ ఎన్నికల పేరుతో మే 11నుంచి నేటి వరకు ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలి చెల్లింపులు నిలిపివేశారన్నారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని, దినసరి వేతనం, పనిదినాల పెంపునకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గెడ్డం రవీంద్రబాబు, రాచర్ల సువర్ణరత్నం, రూతు, మేరీ, దిద్దే నానిబాబు, పసలపూడి రామకృష్ణ పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు



ఉండ్రాజవరం, జూన్ 22: ఉండ్రాజవరంలో వేంకటేశ్వరస్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి హారతులు, అభిషేకాలు, వాస్తుహోమం, నవ కుంభారాధన, ధ్వజారోహణ కార్యక్రమాలు జరిపారు. భజన కార్యక్రమాలు నిర్వహించారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

డ్రైవర్ మృతి.. మృతుడు హరియాణా వాసి



ప్రమాదంలో మృతి చెందిన కింఖాన్

దేవరపల్లి, జూన్ 22: దేవరపల్లి మండలం గౌరీపట్నం ఫ్లైఓవర్ వద్ద శుక్రవారం రాత్రి ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొనడంతో హరియాణా రాష్ట్రానికి చెందిన డ్రైవర్ మస్తాన్ కింఖాన్(29) మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు కలకత్తా నుంచి కర్ణాటకకు సోలార్ ప్యానల్స్ లోడుతో వస్తుండగా గౌరీపట్నం సమీపంలో ఎదురుగా వెళ్తున్న ఇనుప కడ్డీల లోడు లారీ హైవేపై నిలుపుదల చేయడం, ఏవిధమైన సిగ్నల్ లేకపోవడంతో వెనుక నుంచి ఢీకొనడంతో డ్రైవర్ కింఖాన్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. పోలీసులు అతన్ని బయటకు తీసుకొచ్చి 108వాహనంలో కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అతను అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్రీహరిరావు తెలిపారు.

తాళ్లపూడిలో యువకుడి ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడ్డ అచంట వీరాస్వామి

తాళ్లపూడి, జూన్ 22: మండల కేంద్రం తాళ్లపూడిలో శనివారం ఓ యువకుడు ఉరి పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. అచంట వీరాస్వామి(26) దివాన్ చెరువు గ్రామం నుంచి వచ్చి తాళ్లపూడిలోని ఓ భోజన హోటల్లో మాస్టర్‌గా పని చేస్తూ ఇక్కడే అద్దెకు ఉంటున్నాడు. అతడికి రెండేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఓ కుమారుడు ఉండగా, ప్రస్తుతం భార్య గర్భిణి కావడంతో పుట్టింటిలో ఉంటోంది. వీరాస్వామి ఏడు నెలలుగా అత్తవారింటి వద్ద ఉంటున్నట్టు తెలిసింది. రుణాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో వీరాస్వామి ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. మృతుడి తండ్రి సుందరయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నా మని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ శ్యాం సుందర్ తెలిపారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



కొవ్వూరు, జూన్ 22: గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని పట్టణ పోలీసులు శనివారం గుర్తించారు. కొవ్వూరులోని గోష్పాదక్షేత్రంలో నదీ స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మునిగి గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నదిలోని మృతదేహన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి ఎడమచేతిపై బి.వాసు, పార్వతి అని పచ్చబొట్టు రాసి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి ఆచూకీ తెలిసిన వారు పోలీస్టేషన్‌లో సమాచారం అందించాలని సీఐ వి.జగదీశ్వరావు తెలిపారు.

పొలాల్లోకి దూసుకుపోయిన కారు



తాళ్లపూడి, జూన్ 22: మండలంలోని గజ్జరం గ్రామ సమీపంలో ఓ కారు అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకుపోయింది. అక్కడ ఉన్న వ్యవసాయ కూలీలు కారులోని వ్యక్తులను బయటకు లాగారు. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరులేదు. కారులో ప్రయాణిస్తున్న వారంతా ఏలూరు నుంచి పోలవరం వెళుతున్నట్టు సమాచారం.

భర్తపై కోపంతో పురుగుల మందు తాగిన మహిళ

గోపాలపురం, జూన్ 22: భర్తపై కోపంతో మహిళ పురుగులు మందు తాగి అపస్మారకస్థితికి చేరుకుందని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. మండలంలోని వేళ్లచింతలగూడేనికి చెందిన లక్ష్మి తన భర్తతో గొడవపడి పురుగుల మందు తాగింది. అక్కడే ఉన్న ఇద్దరు పిల్లలు సిందూ, లాస్య గమనించి పోలీస్టేషన్‌కు పరిగెత్తుకుంటూ వచ్చి సమాచారం అందించారు. ఎస్ఐ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని లక్ష్మిని పోలీసు వాహనంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని ఎస్ఐ తెలిపారు.

నూతన డీజీపీని కలిసిన ఎమ్మెల్యే బత్తుల



కోరుకొండ, జూన్ 22: ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ ద్వారకా తిరుమలరావును ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శనివారం డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమలరావు నాయకత్వంలో రాష్ట్ర పోలీస్ శాఖ సమర్థవంతంగా పని చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

సీఎస్‌వో, మంత్రి గొట్టిపాటిలకు ఆదిరెడ్డి సత్కారం

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 22: అసెంబ్లీ సమావేశం అనంతరం శనివారం సీఎస్‌వో, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు.

ముగిసిన గణపతి స్వామి వేడుకలు

రాజమహేంద్రవరం కల్చరల్ జూన్ 22: గౌతమీ జీవకారుణ్య సంఘం ఆవరణలోని విజయ సంపత్ గణపతిస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ నెల 19నుంచి 21వ తేదీ వరకు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాలను దేవదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ సుబ్బారావు, కార్యనిర్వహణాధికారి వీవీ పల్లంరాజు పర్యవేక్షించారు.

సచివాలయాల్లో చంద్రబాబు, పవన్ చిత్రపటాలు



అజ్జరంలో చంద్రబాబు, పవన్ చిత్రపటాలు ఏర్పాటు చేసిన దృశ్యం

పెరవలి, జూన్ 22: గ్రామ సచివాలయాల్లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ చిత్రపటాలు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో మండలంలోని సచివాలయాల్లో వారి చిత్రపటాలు ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఆ రెండింటితోపాటు ప్రధాని మోదీ, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే మంత్రి దుర్గేష్ చిత్రపటాలను ఏర్పాటు చేస్తున్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

నల్లజర్ల, జూన్ 22: నల్లజర్ల వెంకటపతి ఆసుపత్రి ఆవరణంలో ఆదివారం ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించనున్నట్టు సత్యసాయి సేవ సంఘం పేర్కొంది. ఉచిత పరీక్షలతోపాటు, మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేస్తారని మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చీపురుగూడేనికి చెందిన చెల్లు సుబ్రహ్మణ్యం కోరారు.

సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలి

పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో హిమమహేశ్వరి

పెరవలి, జూన్ 22: ప్రస్తుతం వర్షాకాలం కావడం వల్ల సీజనల్ వ్యాధులపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఎంపీడీవో హిమమహేశ్వరి ఆదేశించారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మంచి నీటి నిర్వహణ చేయాలని, ఓవర్‌హెడ్ స్టోరేజీ ట్యాంక్ తరచూ శుభ్రం చేయాలని, రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు గ్రామాల్లో ప్రతి స్కూలు, అంగన్‌వాడీ సెంటర్‌లో మంచినీటి పరీక్షలు జరపాలన్నారు. ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో డయేరియాపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి, ఈవోపీఆర్‌డీ రమణ, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible] Miriyala Ramayya S/o Ramakrishna Hanumadas [illegible] Miriyala Janaki W/o Ramayya [illegible] Miriyala Immanuel Raju S/o Ramayya [illegible]

షెడ్యూల్

[illegible] Nidadavole SRO Nidadavole municipal area Nidadavole town in RS No.294 for an extent of [illegible] is measured and bounded by.

Item-1
East : [illegible]
South : Municipal Road.
West : Miriyala Ramayya Ramaraju site.
North : site of venapalli [illegible]

Item-2
East : site of [illegible]
South : Municipal Road.
West : [illegible] Miriyala Janaki.
North : site of venapalli [illegible]

Item-3
East : [illegible] M Ramaraju site
South : Municipal Road.
West : Devisetti [illegible] veerapapa rao site.
North : site of venapalli [illegible]

Item-4
East : Miriyala Janaki.
South : Municipal Road.
West : Devisetti [illegible] veerapapa rao site.
North : site of venapalli [illegible]

N.V.B.L.[illegible]
Cell: 94402 15126

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 22: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యంలో శనివారం నగరంలో యూటీఎఫ్ డైరీని రీజియన్ ఉపవిద్యాశాఖ అధికారి నారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నగర శాఖ అధ్యక్షుడు జీవీవీ. అప్పారావు, ప్రధాన కార్యదర్శి జేవీవీ.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి ఎన్.రవిబాబు, సహాధ్యక్షుడు ఎం.నరేష్, కోశాధికారి ఎస్.తేజ విజయ్ కుమార్, ఎస్వీ రాజగోపాల్ పాల్గొన్నారు.